ESTD : 1999
# విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY
## స్టేట్ విజన్
STATE VISION
శుక్రవారం 16-10-2026 పేజీలు : 16



## మార్కెట్ యార్డులో వరి ధాన్యం, పత్తి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన మంత్రి పొన్నం



3 పేజీలో

## భూపాలపల్లిలో మందుల దందా!



- ఫార్మసిస్ట్‌లు లేకుండానే మందుల విక్రయాలు..
- డ్రగ్ ఇన్‌స్పెక్టర్ తనిఖీలు ఏవీ? నిబంధనలు బేఖాతరు..
- ప్రజల ఆరోగ్యంతో చెలగాటం!

భూపాలపల్లి అక్టోబర్ 26 (విజన్ ఆంధ్ర ) ప్రజల ప్రాణాలను కాపాడాల్సిన మందులే నిర్లక్ష్యానికి గురైతే పరిస్థితి ఏమిటి? రోగులకు సరైన చికిత్స అందించడంలో కీలక పాత్ర పోషించాల్సిన మెడికల్ షాపుల్లో నిబంధనలు పాటిస్తున్నారా? అర్హత కలిగిన ఫార్మసిస్ట్ పర్యవేక్షణలో మందుల విక్రయాలు జరుగుతున్నాయా? ఔషధ నియంత్రణ అధికారులు క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహిస్తున్నారా? అనే ప్రశ్నలు భూపాలపల్లి జిల్లాలో చర్చనీయాంశంగా మారుతున్నాయి.జిల్లాలోని పలు మెడికల్ షాపుల్లో ఫార్మసిస్ట్ అందుబాటులో లేకుండానే మందుల విక్రయాలు జరుగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

7 పేజీలో...

## పెద్ద మల్లారెడ్డిలో విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం!

- రైతు ఫోన్ చేసినా స్పందన కరువు..
- సర్వీస్ వైర్ ఏర్పాటు చేయడంలో జాప్యం

5 పేజీలో...

## కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ మార్చాల పర్యటన

- పాఠశాల తనిఖీ, రైతు పొలాల పరిశీలన, ఇందిరమ్మ ఇళ్ల సందర్శన!
- అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం
- పశుసంవర్ధకశాఖ ఏవో సస్పెన్షన్, ఏఈవో కు షోకాజ్!

11 పేజీలో...

తెలంగాణ స్టేట్ బ్యూరో, విజన్ ఆంధ్ర, అక్టోబర్ 26: నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ సోమవారం కల్వకుర్తి నియోజకవర్గం పరిధిలోని మార్చాల గ్రామంలో పర్యటించి, పాఠశాల నుండి పొలం వరకు, ఇందిరమ్మ ఇంటి నుండి కాటన్ మిల్లు వరకు అన్నింటినీ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

ఈ పర్యటనలో పాఠశాల విద్యా ప్రమాణాలు, రైతుల సంక్షేమ పథకాలు, ఇందిరమ్మ ఇళ్లు, అంగన్వాడీ, కాటన్ మిల్లులిపై



కలెక్టర్ స్వయంగా ఆరా తీశారు.

**పాఠశాల సందర్శన – విద్యా ప్రమాణాలపై ఆరా!**

ముందుగా కలెక్టర్ మార్చాల గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను సందర్శించి పాఠశాల వాతావరణాన్ని

## పోలీసు అమరవీరుల త్యాగాలను మరవద్దు

6 పేజీలో...

## ఎస్ఐఆర్ ప్రక్రియను గడువులోగా పూర్తి చేయాలి



- ఓటరు దరఖాస్తుల పరిష్కారం, రికార్డుల నిర్వహణపై ప్రత్యేక దృష్టి.
- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

9 పేజీలో...

## ఇందూరు నుంచి శబరిమలకు పాదయాత్ర దైవనిర్ణయం

- ప్రారంభించిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్...



15 పేజీలో...

# ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు



కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) అక్టోబర్ 27:సర్వకాలాల్లో అత్యంత ముఖ్యమైన, ప్రసిద్ధ ఇతిహాసాలలో ఒకటైన రామాయణాన్ని రచించిన మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని అంబేద్కర్ నగర్ లోని ఉన్న వాల్మీకి మహర్షి విగ్రహం వద్ద సీనియర్ నాయకులు బోయ కిషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జయంతి వేడుకలకు ఉమ్మడి ఆల్విన్ కాలనీ డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై వాల్మీకి మహర్షి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సమ్మారెడ్డి, శివరాజ్ గౌడ్, మారెళ్ళ శ్రీనివాస్, మల్లేష్, మహేష్, వాలి నాగేశ్వరరావు, రవీందర్, నాగరాజు, జనార్ధన్, పూలరంగడు, రాజేష్ ఇతర కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ ఇంద్ర పార్క్ మల్టీ ప్లస్ డేస్ ధర్నానుజయప్రదం చెయ్యండి

**-సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మాయ కృష్ణ.**

**- భువనగిరి నుండి సిఐటియు ఆధ్వర్యంలో మల్టీ ప్లస్ డేస్ ధర్నా**

**- సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మాయ కృష్ణ**

భువనగిరి నుండి సిఐటియు ఆధ్వర్యంలో మల్టీ ప్లస్ డేస్ ధర్నా వెళ్లడం జరిగింది. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మాయ కృష్ణ మాట్లాడుతూ ముఖ్యంగా మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం 42 వేల రూపాయలు ఇవ్వాలని ఉద్యోగ భద్రత ఇవ్వాలని ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ప్రభుత్వ అధికారులకు వస్తే 100 రోజులలో కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులకు పర్మనెంట్ చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. వెయ్యి రోజులుదాటిన కార్మికులకు ఇచ్చిన మాట నిలబెట్టుకోలేని కాంగ్రెస్ ప్రభుత్వం మరల బిఆర్ఎస్ ప్రభుత్వానికి పట్టిన గతే కాంగ్రెస్ కూడా పడుతుందని కార్మిక వర్గం హెచ్చరిస్తూ అన్ని కార్మిక సంఘాలను ఏకం చేసి ప్రభుత్వాన్ని దింపడానికి సిద్ధమవుతున్న కార్మిక రంగానికి ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని లేనిపక్షంలో అన్ని కార్మిక సంఘాలు సమ్మెలోకి వెళ్తామని ముందిస్తూ హెచ్చరిస్తున్నాం నిత్యవసర ధరలు విపరీతంగా పెరిగినాయి దానికి అనుగుణంగా జీతాలు పెంచాలని కార్మిక వర్గం కదిలింది ఇప్పటికైనా ఆలోచించి కార్మికుల కోసం చర్చ పెట్టి వాళ్లకు ప్రచారం చేయాలని సిఐటియు కోరుకుంటుంది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ నాయకులు ఊదరి రామచంద్ర, ఇటుకల బిక్షపతి, ఆడపువెంకటేష్, బట్టు కొండయ్య,చల్ల రాజయ్య, రాజలింగం, సిర్పంగి రవి, యాదమ్మ, సునీత, శ్యామల భాగ్యమ్మ రేణుక మున్సిపల్ కార్మికులందరు పాల్గొన్నారు.

# ఫిర్యాదుల పరిష్కారానికి ప్రాధాన్యం

**-ఎంపీడీఓ మహబూబ్ అలీ**

కుకునూరుపల్లి, అక్టోబర్ 26, విజన్ ఆంధ్ర : కుకునూరుపల్లి మండలకేంద్రంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం ఐదు ఫిర్యాదులు అందినట్లు ఎంపీడీఓ మహబూబ్ అలీ తెలిపారు. రెవెన్యూ శాఖకు సంబంధించి మూడు, పంచాయతీరాజ్ (ఎంపీఓ) శాఖకు ఒకటి, విద్యుత్ శాఖకు సంబంధించి ఒక ఫిర్యాదు అందినట్లు పేర్కొన్నారు. ప్రజావాణిలో అందిన ఫిర్యాదులను సంబంధిత అధికారులు పరిశీలించి, సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.

# మార్కెట్ యార్డులో వరి ధాన్యం, పత్తి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్

**-ఎల్నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు ప్రజలంతా భాగస్వాములు కావాలి**

**-రైతులు మద్దతు ధర కంటే తక్కువకు ధాన్యం అమ్ముకోవద్దు**

**--హుస్నాబాద్ నియోజకవర్గంలో నేటి నుంచి 136 కొనుగోలు కేంద్రాలు ప్రారంభం**

**-తాగునీటిని పొదుపుగా వినియోగించుకోవాలి నీటి దుర్వినియోగాన్ని అరికట్టాలి**

**- ఎల్నినోపై ఈ నెల 28న అఖిలపక్ష సమావేశం.. అనంతరం ఢిల్లీకి వెళ్లి రాష్ట్రానికి అవసరమైన సహకారం కోరుతాం**

**- హుస్నాబాద్లో మీడియా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్**

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర అక్టోబర్ 26 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్, కోహెడ వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డుల్లో వరి ధాన్యం,పత్తి కొనుగోలు కేంద్రాలను రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు

అనంతరం హుస్నాబాద్లో మీడియా సమావేశంలో మంత్రి పొన్నం మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యం, పత్తిని కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని తెలిపారు.కొనుగోళ్ల సమయంలో తూకంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు పర్యవేక్షించాలన్నారు.ఎంత ధాన్యం వచ్చినా, ఎంత పత్తి వచ్చినా కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ప్రభుత్వ మద్దతు ధర కంటే ఎక్కువ ధర లభిస్తే రైతులు విక్రయించుకోవచ్చని, దళారుల చేతిలో మోసపోవద్దని కోరారు.సన్న ధాన్యానికి బోనస్ను రైతుల ఖాతాల్లో జమ చేసే బాధ్యత ప్రభుత్వానిదేనని భరోసా ఇచ్చారు.రాబోయే సీజన్లో వరి సాగుకు నీరు, విద్యుత్ సరఫరా విషయంలో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉన్నందున రైతులకు ముందుగానే అవగాహన కల్పిస్తున్నామని మంత్రి వివరించారు. భవిష్యత్తులో రైతులే స్వచ్ఛందంగా వరి సాగును తగ్గించే పరిస్థితులు రావచ్చని పేర్కొన్నారు.ఎల్నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉందని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్న నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. తాగునీటి అవసరాల విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం బాధ్యత తీసుకుంటుందని, ప్రతి ఒక్కరూ నీటిని అవసరాలకు అనుగుణంగా పొదుపుగా వినియోగించుకోవాలని కోరారు. నీటి దుర్వినియోగాన్ని అరికట్టాలని పిలుపు నిచ్చారు.ఇంకుడు గుంతల నిర్మాణం, బోర్వెల్ రీచార్జ్, చెరువుల పూడికతీత, కాలువల్లో అడ్డంకుల తొలగింపు వంటి పనులను ఉపాధి హామీ పథకం కింద చేపడుతున్నట్లు తెలిపారు. భూగర్భ జలాల పెంపునకు, నీటి వనరుల సంరక్షణకు ప్రజలు కూడా సహకరించాలని కోరారు.ఎల్నినో ప్రభావం ప్రపంచవ్యాప్తంగా ఉందని, ఇలాంటి పరిస్థితుల్లో రాజకీయ విమర్శలకు ప్రాధాన్యత ఇవ్వకుండా ప్రజలను ఎలా ఆదుకోవాలనే దానిపై దృష్టి పెట్టాలని మంత్రి అన్నారు. ఈ నెల 28న అన్ని రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించి, తాగునీరు, విద్యుత్, వ్యవసాయ రంగాలకు సంబంధించి తీసుకోవాల్సిన చర్యలపై చర్చిస్తామని తెలిపారు. అనంతరం అఖిలపక్ష ప్రతినిధులతో కలిసి ఢిల్లీకి వెళ్లి రాష్ట్రానికి అవసరమైన సహకారం కోరుతామని వెల్లడించారు.హుస్నాబాద్లోనూ అన్ని రాజకీయ పార్టీలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి ఎల్నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు అవసరమైన కార్యాచరణపై చర్చిస్తామని చెప్పారు.రాష్టంలో సమృద్ధిగా వర్షాలు కురిసి పాడిపంటలు పండాలని ఆకాంక్షిస్తూ హుస్నాబాద్లోని శ్రీ రేణుకా ఎల్లమ్మ ఆలయంలో 18వ చండీయాగం నిర్వహించినట్లు మంత్రి తెలిపారు.గ్రామ దేవతల ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలంతా ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటూ ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు చెప్పారు. మంచి వర్షాలు కురవాలని కొండగట్టు ఆలయం చుట్టూ గిరి ప్రదక్షిణతో పాటు వేములవాడ, కొత్తకొండ, శ్రీ రేణుకా ఎల్లమ్మ ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాగార్జునసాగర్లో పూజలు నిర్వహించినట్లు పేర్కొన్నారు.రాష్ట్రంలో 300కు పైగా కరువు మండలాలు ఉన్నాయని, ప్రకృతి వైపరీత్యాలు ముందస్తు సమాచారం లేకుండానే సంభవించే అవకాశం ఉన్నందున వాటిని ఎదుర్కొనేందుకు అందరూ సిద్ధంగా ఉండాలని సూచించారు. 2007లో ప్రారంభమైన గౌరవెల్లి ప్రాజెక్టు కాలువల నిర్మాణానికి సంబంధించి భూసేకరణ ప్రక్రియ వేగంగా కొనసాగుతోందని మంత్రి తెలిపారు. ప్రాజెక్టు కోసం భూములు కోల్పోతున్న రైతుల త్యాగాలను గుర్తిస్తామని, వారి సహకారంతోనే వేల ఎకరాల భూమి సాగులోకి వస్తుందని పేర్కొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల పథకంపై గ్రామాల వారీగా సమీక్ష నిర్వహించాలని మంత్రి సూచించారు. గత పదేళ్లలో ఎన్ని ఇళ్లు మంజూరయ్యాయి, ప్రస్తుత ప్రభుత్వం ఎన్ని ఇళ్లు మంజూరు చేస్తోందనే అంశాలపై ప్రజలకు స్పష్టత ఉండాలన్నారు.తన నియోజకవర్గానికి మొదటి దశలో 3,500, రెండో దశలో 2,000 ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.గుడిసెల్లో నివసిస్తున్న నిరుపేదలకు, చిగురుమామిడి, సుందరగిరి ప్రాంతాల్లో రహదారుల అభివృద్ధి వల్ల ఇళ్లు కోల్పోయిన వారికి, హుస్నాబాద్– అక్కన్నపేట మార్గంలోని మల్లెచెట్టు చౌరస్తా వద్ద రహదారి అభివృద్ధి కారణంగా ఇళ్లు కోల్పోయిన వారికి, చౌటపల్లి పారిశ్రామిక కారిడార్లో భూములు కోల్పోయి అర్హత కలిగిన వారికి ఇందిరమ్మ ఇళ్లు అందించేలా చర్యలు తీసుకుంటామని మంత్రి వివరించారు.హుస్నాబాద్ ప్రాంతంలో కబడ్డీ అకాడమీ ఏర్పాటు చేశామని, స్విమ్మింగ్ పూల్ కూడా అందుబాటులోకి వచ్చిందని మంత్రి తెలిపారు. ఇంజినీరింగ్ కళాశాల, 250 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని వెల్లడించారు.సెట్విన్ సంస్థ ద్వారా అందించే శిక్షణను యువత సద్వినియోగం చేసుకుని స్వయం ఉపాధి అవకాశాలను పెంపొందించుకోవాలని సూచించారు.రైతుల సంక్షేమం, తాగునీటి భద్రత, వ్యవసాయ రంగ పరిరక్షణ, ప్రజల ఆరోగ్యం, యువతకు ఉపాధి అవకాశాల కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఎల్నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు ప్రభుత్వంతో పాటు ప్రజలు, ప్రజాప్రతినిధులు, అన్ని రాజకీయ పార్టీలు సమష్టిగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దండి లక్ష్మి, వైస్ చైర్మన్ చిత్తారి పద్మ, ఏఎంసీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి వైస్ చైర్మన్ బంక చందు జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ కేడం లింగమూర్తి మాజీ ఎంపీపీ ఆకుల వెంకన్న మాజీ సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య పట్టణ మండల కాంగ్రెస్ అధ్యక్షులు వడ్డేపల్లి వెంకటరమణ వెన్నరాజు కాంగ్రెస్ కౌన్సిలర్లు వ్యవసాయ మార్కెట్ కమిటీ మెంబర్లు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతాంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలి

## - ప్రజావాణిలో ఆర్డీవోకు వినతి పత్రం

## - భారతీయ కిసాన్ సాంఘ్ డివిజన్ ఇంచార్జ్ కవ్వ వేణుగోపాల్ రెడ్డి



హుస్నాబాద్ విజన్ ఆంధ్ర అక్టోబర్ 26 : సిద్దిపేట జిల్లాలో నెలకొన్న రైతుల సమస్యల పైన ముఖ్యంగా ఎల్ నీవో ప్రభావంతో కరెంటు మరియు నీళ్ల మరియు రైతులకు కావాల్సిన అవసరాలను దృష్టిలో పెట్టుకొని పనిముట్లు మరియు ఉపాధి హామీ యందు రైతాంగానికి అవసరమైన వాటికి ఉపయోగించాలని అలాగే రైతులకు ఇన్సూరెన్స్ ప్రభుత్వమే భరించాలని బిజెపి కిసాన్ సంఘ్ డివిజన్ ఇంచార్జి కవ్వ వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో సుమారు రోజున ప్రజావాణిలో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎల్ నివో ప్రభావం వల్ల రైతులకు తీవ్ర ప్రభావంతో ప్రత్యాన మార్గాలు చూపాలని నష్టపోయిన రైతాంగానికి ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సాంఘ్ మండల అధ్యక్షులు మరియు రైతులు పాల్గొన్నారు.

## కాళేశ్వర బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో కోజాగరి పౌర్ణమి పూజ..!

మహాదేవపూర్ అక్టోబర్ 26 (విజన్ ఆంధ్ర) : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపురం మండలం కాళేశ్వర గ్రామంలోని బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో శ్రీ సీతారామ స్వామి ఆలయం నందు కోజాగరి పౌర్ణమి సందర్భంగా ఆదివారం రాత్రి ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి, అనంతరం భక్తులు పాలల్లో చంద్రుడిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా రాత్రి 08:00 గంటలకు భజన కార్యక్రమం నిర్వహించగా, రాత్రి 11.30 గంటల నుంచి కౌముది పూజ నిర్వహించారు. పౌర్ణమి వేళ ప్రత్యేక పూజల్లో భక్తులు పాల్గొని స్వామివారి అనుగ్రహం పొందారు. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు.



# బీజేపీ రాష్ట్ర ఐటీ కో-కన్వీనర్‌గా కేశవ్ సోనీ

## -బెల్లంపల్లి నుంచి బీజేపీ రాష్ట్రస్థాయి పదవికి ఎంపిక

బెల్లంపల్లి అక్టోబర్ 26 విజన్ ఆంధ్ర : బీజేపీ తెలంగాణ రాష్ట్ర ఐటీ విభాగం కో-కన్వీనర్‌గా బెల్లంపల్లి పట్టణానికి చెందిన కేశవ్ సోనీ నియమితులయ్యారు. గతంలో ఏబీవీపీలో నగర సహాయ కార్యదర్శి, భాగ్ కన్వీనర్, జోనల్ ఇన్‌చార్జి, టెక్నికల్ సెల్ జిల్లా కన్వీనర్, విభాగ్ కన్వీనర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా పలు బాధ్యతలు నిర్వర్తించారు. సమర్థ భారత్ దక్షిణ బెంగళూరు కోఆర్డినేటర్‌గా, స్వదేశీ జాగరణ మంచ్ తెలంగాణ ప్రాంత ప్రచార ప్రముఖ్‌గా, భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి కేంద్ర కమిటీ సభ్యుడిగా పనిచేశారు. తనకు ఈ బాధ్యత అప్పగించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు, రాష్ట్ర సంఘటనా మంత్రి మధుకర్‌జీకి కేశవ్ సోనీ కృతజ్ఞతలు తెలిపారు. నరేంద్ర మోదీ నాయకత్వంలో తెలంగాణలో బీజేపీని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా పనిచేస్తానని పేర్కొన్నారు.

కేశవ్ సోనీకి రాష్ట్రస్థాయి బాధ్యతలు దక్కడంపై బెల్లంపల్లి పట్టణ, నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు, మంచిర్యాల జిల్లా బీజేపీ, ఏబీవీపీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.



# మహిళల ఆర్థిక స్వావలంబనకే ఉచిత కుట్టు శిక్షణ

## - మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ కళ్యాణ్‌కార్ పద్మాబాయి నర్సింగరావు

గజ్వేల్, 26 అక్టోబర్ 2026 (విజన్ ఆంధ్ర) : మహిళలు స్వయం ఉపాధి సాధించి ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి వృత్తి నైపుణ్య శిక్షణలు ఎంతో దోహదపడతాయని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ కళ్యాణ్‌కార్ పద్మాబాయి నర్సింగరావు పేర్కొన్నారు. జల్ జీవన్ మరియు ఉమెన్ ఎంపవర్‌మెంట్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో గత 45 రోజుల నుండి మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ కార్యక్రమాన్ని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ 4వ వార్డులో విజయవంతంగా నిర్వహించారు. సిద్దిపేట జిల్లా కోఆర్డినేటర్ అనురాధ (వెంకటలక్ష్మి) మహిళలకు ఈ కుట్టు మిషన్ శిక్షణను అందించారు. ఈ శిక్షణ పూర్తి చేసుకున్న సందర్భంగా సోమవారం నాడు 40 మంది మహిళలకు ముఖ్య అతిథిగా హాజరైన వైస్ చైర్‌పర్సన్ పద్మాబాయి నర్సింగరావు సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా వైస్ చైర్‌పర్సన్ మాట్లాడుతూ మహిళలు ఇంటి వద్దనే ఉంటూ గౌరవప్రదమైన జీవనోపాధిని పొందడానికి కుట్టు శిక్షణ



ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. సొసైటీ వారు సేవా దృక్పథంతో ఉచిత శిక్షణ ఇవ్వడం అభినందనీయమని కొనియాడారు. మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థిక స్వావలంబన సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు కౌన్సిలర్లు రొట్టెల శ్రీనివాస్, మన్నే రూప వెంకటేష్, జల్ జీవన్ మరియు ఉమెన్ ఎంపవర్‌మెంట్ సొసైటీ ప్రతినిధులు, శిక్షణ పొందిన మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కొమురవెల్లి మండల కేంద్రంలో "ఖేత్ బచావో అభియాన్

## -- సాగు భూముల సంరక్షణ మరియు ఆరుతడి పంటలపై అవగాహన కార్యక్రమం

కొమురవెల్లి, అక్టోబర్ 26 (విజన్ ఆంధ్ర) : కొమురవెల్లి గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో "ఖేత్ బచావో అభియాన్ -- సాగు భూముల సంరక్షణ మరియు ఆరుతడి పంటల సాగుపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా రైతులకు సాగు భూముల సంరక్షణ ప్రాముఖ్యత, భూసార పరిరక్షణ, నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవాల్సిన అవసరం గురించి అవగాహన కల్పించారు. అలాగే తక్కువ నీటి లభ్యత ఉన్న ప్రాంతాల్లో ఆరుతడి పంటల సాగు ప్రాధాన్యత, పంటల ఎంపిక, నీటి వనరుల సమర్థ వినియోగం, పంటల మార్పిడి విధానాలపై రైతులకు వివరించారు. రైతులు నేల ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ, అందుబాటులో ఉన్న నీటి వనరులను సద్వినియోగం చేసుకొని, తగిన ఆరుతడి పంటలను



సాగు చేయడం ద్వారా వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పోతుగంటి శ్రీనివాస్, గ్రామ రైతులు, మండల వ్యవసాయ అధికారి (హీరా), కొమురవెల్లి వ్యవసాయ విస్తరణ అధికారి (రాజు) పాల్గొన్నారు.

# ముథోల్‌లో మినీ స్టేడియం మంజూరుకు కృషి చేస్తా

## - ఫైనల్‌లో విజేతగా నిలిచిన జట్లకు బహుమతులు అందజేసిన ఎమ్మెల్యే రామారావు పటేల్

ముథోల్, అక్టోబర్ 26 (విజన్ ఆంధ్ర): నియోజకవర్గ కేంద్రమైన ముథోల్‌లో మినీ క్రికెట్ స్టేడియం మంజూరుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే రామారావు పటేల్ తెలిపారు. ఆదివారం ముథోల్‌లోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాల మైదానంలో నిర్వహించిన ఫ్రెండ్‌షిప్ క్రికెట్ టోర్నమెంట్‌కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడల్లో గెలుపోటములు సహజమని, క్రీడాకారులు ఎల్లప్పుడూ క్రీడాస్ఫూర్తిని కలిగి ఉండాలని సూచించారు. ముథోల్‌లో మినీ స్టేడియం నిర్మాణానికి అనువైన స్థలం ఉందని, త్వరలోనే స్టేడియం మంజూరయ్యేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమానికి హాజరైన బైంసా మున్సిపల్ చైర్మన్ తుమోల్ల దత్తు మాట్లాడుతూ ముథోల్ మైదానంలో తాను క్రికెట్ ఆడిన రోజులను గుర్తుచేసుకున్నారు. ముథోల్, బైంసా ప్రాంతాల్లో కులమతాలకు అతీతంగా క్రీడాస్ఫూర్తిని చాటుతూ క్రీడలను ప్రోత్సహించేందుకు ప్రతి




ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అనంతరం వారం రోజులపాటు నిర్వహించిన ఫ్రెండ్‌షిప్ క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్‌లో విజేతగా నిలిచిన టెక్నో ముథోల్ జట్టుకు మొదటి బహుమతిగా రూ. 30 వేల నగదును, ద్వితీయ స్థానంలో నిలిచిన సర్పంచ్-11 ధర్మాబాద్ జట్టుకు రూ. 15 వేల నగదును ఎమ్మెల్యే రామారావు పటేల్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ముథోల్, అష్ట గ్రామాల సర్పంచులు ఏజాజుద్దీన్, రావుల శ్రీనివాస్, కాంగ్రెస్, బీజేపీ మండల అధ్యక్షులు సాపేవార్ కిష్టయ్య, కోరి పోతన్న, ఎస్సై బిట్ల పెర్సిస్, ఈవో అన్వర్ అలీ, నాయకులు తాటివార్ రమేష్, పట్టెపురం సతీష్ రెడ్డి, ఇమ్రాన్ ఖాన్, జీవన్, శ్రీనివాస్, మగ్దుమ్, టోర్నమెంట్ నిర్వాహకులు విష్ణు, అఫ్రోజ్, మేరాజ్ ఖాన్, దాదా, సికిందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీఐ రక్షక్ భిక్కనూర్ మండల కన్వీనర్‌గా చికోటి సాయి మణికంఠ

**-ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి.. సమాచార హక్కుపై అవగాహన కల్పిస్తా**



భిక్కనూర్ అక్టోబర్ 26 (విజన్ ఆంధ్ర ): కామారెడ్డి జిల్లా భిక్కనూర్ మండల ఆర్టీఐ రక్షక్ కన్వీనర్‌గా చికోటి సాయి మణికంఠ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆర్టీఐ రక్షక్ రాష్ట్ర అధ్యక్షుడు సతీష్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. సమాచార హక్కు చట్టంపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్రభుత్వ శాఖల్లో పారదర్శకత, జవాబుదారీతనం పెంపొందించేందుకు కృషి చేస్తానన్నారు. ప్రభుత్వ పథకాల అమలుకు సంబంధించిన సమాచారాన్ని ప్రజలకు చేరవేస్తూ, చట్ట పరిధిలో ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాల నుంచి అవసరమైన సమాచారాన్ని పొందేందుకు ప్రజలు సమాచార హక్కు చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

# ముథోల్‌లో కోజాగిరి పౌర్ణమి శోభ

## ఆలయాల్లో ప్రత్యేక పూజలు.. పవమాన విష్ణు యాగం నిర్వహణ

ముథోల్, అక్టోబర్ 26 (విజన్ ఆంధ్ర): మండల కేంద్రమైన ముథోల్‌లో కోజాగిరి పౌర్ణమి వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం, శ్రీ పశుపతినాథ్ శివాలయం, మహాలక్ష్మి మందిరాల్లో ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టారు. అభిషేకాలు, యాగాలు, హారతులతో ఆలయాలుఆధ్యాత్మికశోభనుసంతరించుకున్నయి

శనివారం, ఆదివారం శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో పంచసూక్త పవమాన అభిషేకం, పవమాన విష్ణు యాగం నిర్వహించారు. సోమవారం కోజాగిరి పౌర్ణమి సందర్భంగా శ్రీ పశుపతినాథ్ శివాలయంలో లఘు రుద్రాభిషేకం, మహాలక్ష్మి మందిరంలో శ్రీసూక్త అభిషేకం, హారతి కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం హరికథ నిర్వహించి, భక్తులకు మహాప్రసాదం పంపిణీ చేశారు.

గురుపాద పూజ ప్రాముఖ్యతపై వివరణలి

ఈ సందర్భంగా గురుపాద పూజ ప్రాముఖ్యతను వేదమూర్తులు వివరించారు. గురువుల ఆశీస్సులు పొందుతూ, వారు బోధించిన మార్గంలో నడవడం ద్వారా ఆధ్యాత్మిక ఉన్నతిని సాధించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో వేదమూర్తి ఉమేష్ మహారాజ్ (టాక్లికర్), అవధూత్ మహారాజ్, రాజాభావు శాస్త్రి, వసంత్ రావు దేశ్‌పాండే, నర్సింగ్ రావు దేశ్‌పాండే, ప్రకాష్ శాస్త్రి, ప్రణీత్ శాస్త్రి, మదుకర్ కొండ్వాక్ పాల్గొన్నారు. మహారాష్ట్రలోని పూర్ణ సమీపంలోని వేద పాఠశాల, గురుకులానికి చెందిన ఆచార్యులు, విద్యార్థులు



హాజరయ్యారు.

అలాగే బీసీ సంఘం అధ్యక్షుడు వరగంటి విట్టల్, కోశాధికారి జిందంవార్ వెంకటేష్, ఉపాధ్యక్షుడు పల్లె నాగేష్, మాజీ ఎంపీటీసీ సభ్యుడు పోతన్న యాదవ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేదమూర్తులు, మహారాజ్‌లను శాలువాలతో సత్కరించి వారి ఆశీర్వాదాలు పొందారు.

కోజాగిరి పౌర్ణమిని పురస్కరించుకుని నిర్వహించిన ప్రత్యేక పూజలు, అభిషేకాలు, యాగాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివార్లను దర్శించుకున్నారు. దీంతో పట్టణంలోని ఆలయాల్లో భక్తిమయ వాతావరణం నెలకొంది.

# రేగొండలో పోలీస్ స్టేషన్లోతెలంగాణ ఉ ద్యమకారుల బైండోవర్..

రేగొండ, అక్టోబర్ 26 (విజన్ ఆంధ్ర న్యూస్ ): రేగొండ మండలంలో తెలంగాణ ఉద్యమకారులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంటి ముట్టడి కార్యక్రమంలో భాగంగా రేగొండ ఎస్సై డి సుధాకర్, హెడ్ కానిస్టేబుల్ తాళ్లపల్లి లింగమూర్తి గౌడ్ మరియు వివిధ సిబ్బంది ఆధ్వర్యంలో ఉ ద్యమకారులను సోమవారం అరెస్టు చేసి బైండోవర్ చేయడం జరిగింది. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల హామీలు ఉద్యమకారులకు ఇచ్చినటువంటి హామీలు అమలు చేయాలని ఈరోజు రేవంత్ రెడ్డి ఇంటి ముట్టడి కార్యక్రమం ఉన్నది. ఈ సందర్భంగా రేగొండ పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగింది అనంతరం ఉద్యమకారులు మాట్లాడుతూ ఈ అరెస్టులతో బైండోవర్లతో ఉద్యమకారులను ఆపలేరని కచ్చితంగా ఉద్యమకారులకు ఇచ్చినటువంటి హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమం సమయంలో మేము ఎన్నో కష్ట,నష్టాలు అనుభవించామని తెలంగాణ ఉద్యమం కోసం మా సమయాన్ని కొన్ని సంవత్సరాలు వృధా చేశామని, మమ్మల్ని ఇప్పటికైనా గుర్తించి ఎన్నికల సమయంలో ఉద్యమకారులకు 250 గజాల ప్లాటు, 25 వేల పెన్షన్, హెల్త్ కార్డు, ఇందిరమ్మ ఇండ్లు, ఉద్యమకారుల పిల్లలకు విద్య వైద్యం మరియు ఫ్రీ బస్సు పాస్ ఇలాంటి హామీలు ఎన్నో ఇవ్వడం జరిగింది. ఇప్పటికైనా ఈ హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. అరెస్ట్




అయిన వారిలో తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక సంఘం నాయకులు రాష్ట్ర నాయకులు పున్నం రవి, మాజీ ఎంపిటిసి లు మైస బిక్షపతి, పట్టెం శంకర్ తెలంగాణ ఉద్యమకారుల సంఘం మండల అధ్యక్షుడు పత్తి బుచ్చిరెడ్డి రేగొండ మాజీ సర్పంచి ఏడు నూతుల విజేందర్ రెడ్డి ఉద్యమకారుల సంఘం జిల్లా నాయకులు గోగుల అశోక్ రెడ్డి, రూపిరెడ్డి లింగారెడ్డి, గండి తిరుపతి గౌడ్ బిఆర్ఎస్వి రాష్ట్ర జనరల్ సెక్రెటరీ గుర్రాల సుమన్ రెడ్డి ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు పసుల అశోక్, మాదగాని రామచందర్ గౌడ్, వెల్దండి అశోక్, ముదురుకోళ్ల సుధాకర్, మాచర్ల లింగమూర్తి, తదితరులను బాండ్ ఓవర్ చేశారు.

# పెద్ద మల్లారెడ్డిలో విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం!

## -రైతు ఫోన్ చేసినా స్పందన కరువు.. సర్వీస్ వైర్ ఏర్పాటు చేయడంలో జాప్యం

భిక్కనూర్ అక్టోబర్ 26( విజన్ ఆంధ్ర ): భిక్కనూర్ మండలం పెద్ద మల్లారెడ్డి గ్రామంలో విద్యుత్ శాఖ అధికారుల పనితీరుపై రైతు అసహనం వ్యక్తం చేస్తున్నాడు. తన వ్యవసాయ భూమిలో విద్యుత్ స్తంభంపై ఉన్న సర్వీస్ వైర్ తెగిపోవడంతో సంబంధిత విద్యుత్ అధికారులకు ఫోన్ చేసి సమస్యను వివరించినప్పటికీ, ఇప్పటివరకు వైర్ ఏర్పాటు చేయలేదని రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు.

వ్యవసాయ పనులకు విద్యుత్ ఎంతో అవసరమైన సమయంలో సర్వీస్ వైర్ తెగిపోవడం, అధికారులకు సమాచారం ఇచ్చినా సమస్య పరిష్కారం కాకపోవడం రైతును ఇబ్బందులకు గురిచేస్తోంది. రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాల్సిన విద్యుత్ శాఖ సిబ్బంది స్పందించకపోవడంపై స్థానికంగా ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

ఫోన్ చేసినా ఫలితం లేదా?

విద్యుత్ సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ మరమ్మతులు చేపట్టకపోవడంపై రైతు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నాడు. చిన్నపాటి మరమ్మతుల కోసం కూడా రైతులు రోజుల తరబడి ఎదురుచూడాల్సి వస్తే వ్యవసాయ పనులు ఎలా సాగుతాయని ప్రశ్నిస్తున్నాడు. అయితే, ఈ సమస్యపై విద్యుత్ శాఖ అధికారులు తమ వివరణ ఇవ్వాల్సి ఉంది.

ఏఈ, డీఈ వెంటనే స్పందించాలి

పెద్ద మల్లారెడ్డి గ్రామంలో రైతు ఎదుర్కొంటున్న సమస్యపై విద్యుత్ శాఖ ఏఈ, డీఈ అధికారులు తక్షణమే స్పందించి, సంబంధిత సిబ్బందితో సర్వీస్ వైర్‌ను ఏర్పాటు చేయించాలని రైతు కోరుతున్నాడు. వ్యవసాయ పనులకు ఆటంకం కలగకుండా సమస్యను త్వరితగతిన పరిష్కరించి రైతులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు

# గ్రాడ్యుయేట్ ఓటరు నమోదు ప్రక్రియపై యువతను చైతన్యపరుస్తున్న రేగొండ బిఆర్ఎస్ నాయకులు..

రేగొండ, అక్టోబర్ 26, (విజన్ ఆంధ్ర న్యూస్.)మండల పార్టీ అధ్యక్షుడు అంకం రాజేందర్ గారి ఆధ్వర్యంలో సోమవారం రేగొండ మండలంలోని కనిపర్తి, నాగుర్లపల్లి, రాయపల్లి, దమ్మన్నపేట గ్రామాల్లో గ్రాడ్యుయేట్ ఓటర్ల ఇళ్లకు వెళ్లి ఓటరు నమోదు ప్రక్రియ గురించి వివరించడం జరిగింది. అలాగే ఆయా గ్రామాల బిఆర్ ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు, సర్పంచులను కలిసి గ్రాడ్యుయేట్ ఓటరు నమోదు ప్రక్రియపై అవగాహన కల్పించడం జరిగింది.



ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ రైతుబంధు జిల్లా మాజీ అధ్యక్షులు ఇంగే మహేందర్, మార్కెట్ వైస్ చైర్మన్ సామల పాపిరెడ్డి, దీ-ా టౌన్ అధ్యక్షులు కోలేపాక బిక్షపతి, దీ-ా యువజన నాయకుడు బానోత్ వినోద్, నాగుర్లపల్లి సర్పంచ్ బూర్గుల రాంబాబు, ఉపసర్పంచ్ సూర గణేష్, గ్రామ అధ్యక్షుడు ఏనుగు భూపతిరెడ్డి, గంద్ర యువసేన నాయకుడు నగేష్, బొల్ల రాజు రెడ్డి, మోర్ రాజు, బొల్లిపెల్లి సదయ్య, జనగాని బిక్షపతి, పెద్దిరెడ్డి రాజు, కుంట రాజు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## పెద్ద మల్లారెడ్డిలో మహిళా సమాఖ్య భవనానికి భూమిపూజ

**-కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, మహిళల హాజరు**

భిక్కనూర్ , అక్టోబర్ 26 (విజన్ ఆంధ్ర ): భిక్కనూర్ మండలం పెద్ద మల్లారెడ్డి గ్రామంలో సోమవారం మహిళా సమాఖ్య భవన నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు. టీపీసీసీ అధ్యక్షులు ఇంద్రకరణ్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగన్నగారి నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఇటిక్యాల బాగారెడ్డి, భిక్కనూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ స్వామి, గ్రామ సర్పంచ్ సాయ గౌడ్, ఎస్ఎస్ చైర్మన్ రాజా గౌడ్, మహిళా అధ్యక్షురాలు వెంకట్ లక్ష్మీ, ఉపసర్పంచ్ చైతన్య, కొండల్ రెడ్డి, ఎంపీడీవో సవిత రెడ్డి, ఏపీఎం సాయిల్, పంచాయతీ కార్యదర్శిలక్ష్మి,గ్రామ కాంగ్రెస్ నాయకులు, పిల్లి సంతోష్, వడ్ల శ్రీనివాస్, బైండ్ల పరుశరాములు, నట్ట లింగం, ఇటిక్యాల ఎల్లం రెడ్డి,కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తెలకపల్లి ఎక్సైజ్ కార్యాలయంలో ఈనెల 28న పట్టుబడిన వాహనాలకు వేలం

నాగర్ కర్నూలు జిల్లా, (ఫోటో జర్నలిస్ట్ మల్లేష్ బాబు) అక్టోబర్ 26 తెలకపల్లి, ఎక్సైజ్ కార్యాలయంలో ఈనెల 28న డిస్టిక్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఆఫీసర్
(డిపిఈ ఓ) ఆధ్వర్యంలో
ఉదయం 11 గంటలకు పట్టుబడిన వాహనాలకు వేలం పాటలు నిర్వహించనున్నట్లు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ గోవర్ధన్ తెలిపారు ఆసక్తి గలవారు ముందస్తుగా హాజరై ధరావత్ రుసుము చెల్లించి వేలంలో పాల్గొనాలని కోరారు.



# వాల్మీకి మహర్షి జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకం

బెల్లంపల్లి అక్టోబర్ 26 విజన్ ఆంధ్ర: మహర్షి వాల్మీకి జయంతి వేడుకలను బీజేపీ ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో బెల్లంపల్లి పట్టణంలోని కోదండ రామాలయంలో ఘనంగా నిర్వహించారు. వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాల వేసి, దీపం వెలిగించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు అమురాజుల శ్రీదేవి, బీజేపీ రాష్ట్ర సీనియర్ నాయకుడు కొయ్యల ఏమాజీ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.
ఈ సందర్భంగా ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ.. వాల్మీకి మహర్షి జీవితం పరివర్తనకు, ఆలోచనలకు, స్ఫూర్తికి ప్రతీక అని పేర్కొన్నారు. ఆదికవిగా ప్రసిద్ధి చెందిన వాల్మీకి రచించిన రామాయణం భారతీయ సంస్కృతి, ధర్మం, నైతిక విలువలకు మార్గదర్శకమన్నారు. యువత ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకుని విద్య, నైతిక విలువలు, సామాజిక బాధ్యతలకు ప్రాధాన్యమిస్తూ ఉన్నత స్థాయికి ఎదగాలని పిలుపునిచ్చారు.



ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు బొల్లెద్ల కేశవరెడ్డి, ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు నర్సింగ్ రాజు, జిల్లా కార్యదర్శి సీహెచ్ స్వామి, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ కాసిపాక గంగారం, జిల్లా కౌన్సిల్ సభ్యుడు శనిగారపు శ్రావణ్, బీజేపీ నాయకులు నస్పూరి లక్ష్మణ్, గంపల నరేష్, రామ్ హరీష్, డోలే చంద్రకాంత్, దుర్గం భరత్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు అమరవీరుల త్యాగాలను మరవద్దు

**-- రక్తదానంతో ప్రాణదాతలు కావాలి**

**-- డీసీపీ రాజమహేంద్ర నాయక్**



స్టేషన్ ఘన్‌పూర్, అక్టోబరు 26, (విజన్ ఆంధ్ర): శాంతిభద్రతల పరిరక్షణ కోసం ప్రాణత్యాగాలు చేసిన పోలీస్ అమరవీరుల త్యాగాలను ప్రజలు ఎప్పటికీ మరువకూడదని వెస్ట్ జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్, ఐపీఎస్ అన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం స్టేషన్ ఘన్‌పూర్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో మున్సిపల్ కేంద్రంలోని గార్డెన్స్‌లో జనగామ ప్రభుత్వ రక్తనిధి సహకారంతో రక్తదాన శిబిరం నిర్వహించారు. స్టేషన్ ఘన్‌పూర్, చిల్పూర్, రఘునాథ్‌పల్లి, లింగాల ఘణపురం మండలాలకు చెందిన యువత పెద్ద సంఖ్యలో పాల్గొని రక్తదానం చేశారు. ప్రజల నుంచి మొత్తం 117 యూనిట్ల రక్తాన్ని సేకరించారు. స్వచ్ఛందంగా రక్తదానం చేసిన యువతకు డీసీపీ చేతుల మీదుగా సర్టిఫికెట్లు, పండ్లు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ రక్తదానం ఎంతో విలువైనదని, ఒకరు చేసే రక్తదానం ముగ్గురి ప్రాణాలను కాపాడే అవకాశం ఉందని అన్నారు. ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరూ రక్తదానానికి ముందుకు రావాలని



పిలుపునిచ్చారు. హనుమకొండ--హైదరాబాద్ ప్రధాన రహదారిపై జరిగే ప్రమాదాల్లో గాయపడిన వారికి సకాలంలో రక్తం అందక ప్రాణనష్టం సంభవించే పరిస్థితులు ఉన్నాయని, యువత రక్తదానం చేయడం ద్వారా బాధితులకు ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. ప్రజలు మత్తు పదార్థాలకు దూరంగా ఉండటంతో పాటు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ ఘన్‌పూర్ ఏసీపీ భీం శర్మ, సీఐలు శ్రీనివాస్, జి వేణు, మున్సిపల్ చైర్‌పర్సన్ వినయ్ కుమార్, ఎస్ఐలు రాజేష్, అరుణ్, శ్రవణ్, భరత్, వైద్యులు, లయన్స్ క్లబ్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ మాఫియా ను ప్రోత్సహిస్తున్న డాక్టర్లు మెడికల్ షాప్ యజమానులు

తొర్రూర్ డివిజన్ అక్టోబర్ 26 (విజన్ ఆంధ్ర) తొర్రూర్ ప్రైవేట్ వైద్యశాల లో మెడికల్ మాఫియాను ప్రోత్సహిస్తున్న డాక్టర్లు మెడికల్ షాప్ డిస్పెన్సరీ యజమానులు. హాస్పిటల్ లోకి అడుగు పెట్టాలంటే భయపడుతున్న తొర్రూర్ డివిజన్ ప్రజలు. తొర్రూర్ నెల్లికుదురు దంతాలపల్లి పెద్దవంగర రాయపర్తి కొడకండ్ల మండలాలలోని ప్రజలు వైద్యం సరిగా ఆ మండలాలలో అంధక, డివిజన్ కేంద్రంలోని ప్రైవేట్ హాస్పిటల్స్ కు వచ్చి వైద్యం చేయించుకుంటే టెస్టుల కు, మెడికల్ డిస్పెన్సరీ షాపుల ఒనర్ల బిల్లును చూసి బెంబేలెత్తుతున్న ప్రజానీకం.

– మందులకు బిల్లు ఇవ్వని డిస్పెన్సరీలు

ప్రైవేట్ వైద్యశాలలో ఉన్న డిస్పెన్సరీలు (మెడికల్ షాప్ యజమానులు) ఏ ఒక్క పేషెంట్ కు బిల్లు ఇవ్వరు. వాళ్లు చెప్పిందే వేదం. అసలు ఆ డిస్పెన్సరీకి మెడికల్ ఏజెన్సీల నుండి ఎన్ని మందులు వస్తున్నాయి ప్రజలకు ఎన్ని మందులు ఇస్తున్నారు అనే లెక్కలు చూడని డ్రగ్ ఇన్స్పెక్టర్. మెడికల్ షాప్ డిస్పెన్సరీలు ఇచ్చే మామూళ్లకు అలవాటు పడి డిస్పెన్సరీలను ఎన్నడూ తనిఖీలు చేయని అధికారులు. డిస్పెన్సరీలో ఫార్మసిస్ట్ పనిచేయాలనే నిబంధన ఉన్న డిస్పెన్సరీలలో ఫార్మసిస్టులు అవుతాదని దాఖలాలు చాలా ఉన్నాయి.




– సర్జికల్ మెడిసిన్స్‌తో దోసుకుంటున్న డిస్పెన్సరీలు

ప్రైవేట్ హాస్పిటల్ లలో ఆపరేషన్లకు వచ్చే రోగుల దగ్గర ఐ వి సెట్లు సిరంజిలు గ్లూకోస్ బాటిల్స్ మొదలగు వాటిపై కూడా బిల్లులు ఇవ్వని డిస్పెన్సరీలు. గుండు గుత్తగా మాట్లాడుకొని ఆపరేషన్లు నిర్వహిస్తున్న డాక్టర్లు మెడికల్ డిస్పెన్సరీ యజమానులు. ఇలాంటి అవకతవకలపై లోతైన చర్యలు డిఎంహెచ్వో తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ప్రజల కోసం పనిచేయవలసిన అధికారులు ప్రైవేట్.హాస్పిటల్, యజమానులు ఇచ్చే బహుమతుల కోసం పనిచేస్తున్న వైద్యశాఖ అధికారులు.

కలెక్టర్. స్నేహ శబరిష్ ప్రత్యేక చర్యలు తీసుకోవాలి

తొర్రూర్ లోని ప్రైవేట్ వైద్యశాలలపై డిస్పెన్సరీల డాక్టర్లు తీసుకునే బిల్లులు రికార్డులపై పరిశీలించి ప్రజలకు న్యాయం చేయాలని తొర్రూర్ డివిజన్ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

ప్రైవేట్ హాస్పిటల్ రికార్డులను వైద్యశాఖ మంత్రి పరిశీలించాలి

తొర్రూర్ ప్రైవేట్ హాస్పిటల్ లలో మెడికల్ మాఫియాను స్వయంగా తెలంగాణ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సిలారపు దామోదర రాజనర్సింహా సందర్శించి ప్రజలకు సరైన న్యాయం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని డ్రగ్ ఇన్స్పెక్టర్, డిఎం హెచ్ ఓ ల వివరణ తీసుకొని మెడికల్ షాపులలో కానీ డిస్పెన్సరీలో కానీ మెడికల్ బిల్లులను చెక్ చేయాలని తొర్రూర్ డివిజన ప్రాంత ప్రజలకు సరైన సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వ వైద్యశాలలో అన్ని విధాల పరీక్షలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# బోడుప్పల్‌లో ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ సందడి

## - లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపిన డీసీసీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్

బోడుప్పల్, అక్టోబర్ 26 (విజన్ ఆంధ్ర): బోడుప్పల్ సర్కిల్ ఇందిరానగర్ కాలనీలో సోమవారం నిర్వహించిన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. నూతన గృహప్రవేశ కార్యక్రమాన్ని ప్రారంభించి లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద,మధ్యతరగతి కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేయడమే ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రధాన లక్ష్యమని అన్నారు. సొంత ఇల్లు ప్రతి కుటుంబానికి భద్రతతో పాటు ఆత్మగౌరవాన్ని అందిస్తుందని పేర్కొన్నారు. అర్హులైన పేదలకు ఇళ్లను అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు.నూతన గృహంలోకి అడుగుపెడుతున్న లబ్ధిదారుల కుటుంబం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్ల బిబ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్,మాజీ అధ్యక్షుడు పోగుల నర్సింహారెడ్డి, బోడుప్పల్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొమ్మక్ కళ్యాణ్ కుమార్,చెంగిచెర్ల డివిజన్ అధ్యక్షుడు పోగుల దిలీప్ రెడ్డి,నాయకులు బద్దులసత్యనారాయణ యాదవ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బద్దుల శ్రీకాంత్ యాదవ్,ఇందిరమ్మ కమిటీ సభ్యుడు ఏ. రాములు తదితరులు పాల్గొన్నారు.





# బాల కార్మికులు పత్తి చేను పనులకు వెళ్ళకుండా అడ్డుకున్న స్వచ్ఛంద సంస్థ

అచ్చంపేట అక్టోబర్ 26 (విజన్ ఆంధ్ర) : బడిబయటి పిల్లలు (బాల కార్మికులు) వివిధ పనులకు వెళ్తున్న వారిని సోమవారం మండల కేంద్రమైన బల్మూర్ లో ఆటోలు ట్రాక్టర్లను ఆపి బఢీఊడు పిల్లలుగా గుర్తించి వారిని పత్తి చేను పనులకు వెళ్లకుండా బడికి పంపించే విధంగా బాలల పరిరక్షణ విభాగం స్వచ్ఛంద సంస్థ కోనేరు ఆధ్వర్యంలో సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు ప్రధానంగా లింగాల క్యాంప్ రాయవరం దారారం బల్మూర్ ప్రాంతాల నుంచి పిల్లలను పండ్లకు తీసుకు వెళ్తున్న వాహనాలను ఆపి అవగాహన కల్పించారు వివిధ గ్రామాల నుంచి వెళ్తున్న 22 మంది బడిఉడు పిల్లలను పనుల నుంచి విముక్తి కల్పించి అధికారులకు తెలియపరిచారు బడికి వెళ్లకుండా పనులకు వెళు న్న పిల్లలను వారి పాఠశాలలకు పంపించడం జరిగింది ఈ కార్యక్రమంలో చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ మల్లేష్ కానిస్టేబుల్ ప్రసాద్ కోనేరు సంస్థ ప్రాజెక్టు కోఆర్డినేటర్ ఆంజనేయులు ఏరియా కోఆర్డినేటర్స్ జాకీర్ హుస్సేన్ శ్రీనివాసులు శివుడు స్థానిక సర్పంచి శిరీష ఏచ్చు మహేష్ తదితరులు పాల్గొన్నారు

# కోజాగరి పౌర్ణమి ప్రత్యేక పూజాలు..!

మహాదేవపూర్ అక్టోబర్ 26 (విజన్ ఆంధ్ర) : శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆది ముక్తీశ్వర స్వామి ఆలయం (బాలాలయం)లో కోజాగరి పౌర్ణమి సందర్భంగా ఆదివారం రాత్రి ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ ఉప ప్రధాన అర్చకులు నగేష్ శర్మ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించి, అనంతరం భక్తులు పాలల్లో చంద్రుడిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా రాత్రి 10 గంటలకు భజన కార్యక్రమం నిర్వహించగా, రాత్రి 11.30 గంటల నుంచి కౌముది పూజ నిర్వహించారు. పౌర్ణమి వేళ ప్రత్యేక పూజల్లో భక్తులు పాల్గొని స్వామివారి అనుగ్రహం పొందారు. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో కాళేశ్వరం గ్రామ సర్పంచ్ వెన్నపురెడ్డి మోహన్ రెడ్డి, ఆలయ ధర్మకర్త గంధేసిరి సత్యనారాయణ, సీనియర్



అసిస్టెంట్ ఉమామహేష్, అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భూపాలపల్లిలో మందుల దందా!

- ఫార్మసిస్టులు లేకుండానే మందుల విక్రయాలు..
- డ్రగ్ ఇన్‌స్పెక్టర్ తనిఖీలు ఏవీ? నిబంధనలు బేఖాతరు..
- ప్రజల ఆరోగ్యంతో చెలగాటం!



భూపాలపల్లి అక్టోబర్ 26 (విజన్ ఆంధ్ర ) ప్రజల ప్రాణాలను కాపాడాల్సిన మందులే నిర్లక్ష్యానికి గురైతే పరిస్థితి ఏమిటి? రోగులకు సరైన చికిత్స అందించడంలో కీలక పాత్ర పోషించాల్సిన మెడికల్ షాపుల్లో నిబంధనలు పాటిస్తున్నారా? అర్హత కలిగిన ఫార్మసిస్ట్ పర్యవేక్షణలో మందుల విక్రయాలు జరుగుతున్నాయా? ఔషధ నియంత్రణ అధికారులు క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహిస్తున్నారా? అనే ప్రశ్నలు భూపాలపల్లి జిల్లాలో చర్చనీయాంశంగా మారుతున్నాయి.జిల్లాలోని పలు మెడికల్ షాపుల్లో ఫార్మసిస్ట్ అందుబాటులో లేకుండానే మందుల విక్రయాలు జరుగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మందుల కొనుగోలు విషయంలో ప్రజలకు సరైన సూచనలు అందుతున్నాయా? వైద్యుల ప్రిస్క్రిప్షన్ అవసరమైన మందులను నిబంధనల ప్రకారమే విక్రయిస్తున్నారా? అనే అంశాలపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి. అయితే, ఈ ఆరోపణలపై అధికారిక విచారణ ద్వారా వాస్తవాలు నిర్ధారించాల్సి ఉంది.

**తనిఖీలు ఎక్కడ.. పర్యవేక్షణ ఏది?**

మెడికల్ షాపుల్లో నిబంధనల అమలును పర్యవేక్షించాల్సిన డ్రగ్ కంట్రోల్ విభాగం పాత్ర కీలకం. ఫార్మసిస్ట్ అందుబాటులో ఉన్నారా? మందుల నిల్వలు, విక్రయాల రికార్డులు నిబంధనల ప్రకారం ఉన్నాయా? గడువు ముగిసిన మందులు విక్రయానికి ఉంచుతున్నారా? ప్రిస్క్రిప్షన్ అవసరమైన ఔషధాలను నిబంధనలకు విరుద్ధంగా విక్రయిస్తున్నారా? వంటి అంశాలను అధికారులు తనిఖీల్లో పరిశీలించాలి. కానీ జిల్లాలో తనిఖీలు సమర్థంగా జరుగుతున్నాయా లేదా అన్న దానిపై ప్రజల్లో ప్రశ్నలు తలెత్తుతున్నాయి. తనిఖీలు క్రమం తప్పకుండా నిర్వహించి, ఉల్లంఘనలకు పాల్పడే వారిపై చర్యలు తీసుకుంటేనే పరిస్థితిలో మార్పు వచ్చే అవకాశం ఉంది.

**అవగాహన లేకుండా మందుల వినియోగం ప్రమాదకరం.**

ప్రతి మందుకు నిర్దిష్ట వినియోగ విధానం, మోతాదు, జాగ్రత్తలు ఉంటాయి. అర్హత కలిగిన ఫార్మసిస్ట్ సూచనలు లేకుండా మందులు తీసుకోవడం, వైద్యుల సలహా లేకుండా యాంటీబయాటిక్స్ వాడటం, సొంత నిర్ణయంతో మందుల మోతాదును మార్చుకోవడం ఆరోగ్య సమస్యలకు దారితీయవచ్చు. ముఖ్యంగా పిల్లలు, వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడేవారి విషయంలో మరింత జాగ్రత్త అవసరం. అందువల్ల మెడికల్ షాపుల్లో నిబంధనల అమలు కేవలం అధికారిక వ్యవహారం మాత్రమే కాదు.. ప్రజారోగ్యానికి సంబంధించిన కీలక అంశం. అధికారులు స్పందించాలి.. వాస్తవాలు వెలుగులోకి రావాలి. భూపాలపల్లి జిల్లాలోని మెడికల్ షాపులపై ఔషధ నియంత్రణ అధికారులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలనే డిమాండ్ వినిపిస్తోంది. ఫార్మసిస్టుల అర్హతలు, వారి అందుబాటు, మందుల విక్రయాల విధానం,మార్కెట్ మందులు, శాంపిల్ విక్రయాలు జరుగుతున్నట్లు ప్రచారం. అవసరమైన రికార్డులను పరిశీలించి నిబంధనలు ఉల్లంఘించినట్లు తేలితే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. అదే సమయంలో తనిఖీల వివరాలను పారదర్శకంగా వెల్లడించి, ప్రజలకు ఫిర్యాదు చేసే మార్గాలను అందుబాటులో ఉంచాలి.

ప్రజల ఆరోగ్యంతో ముడిపడి ఉన్న ఔషధ విక్రయాల విషయంలో నిర్లక్ష్యానికి తావుండకూడదు. భూపాలపల్లి జిల్లాలో మెడికల్ షాపుల నిర్వహణపై అధికారులు దృష్టి సారించి, వస్తున్న ఆరోపణలపై విచారణ జరిపి వాస్తవాలను వెల్లడించాలి. నిబంధనలు పాటించేలా చర్యలు తీసుకుంటారా? లేక ఫిర్యాదులు, ఆరోపణలు కాగితాలకే పరిమితమవుతాయా? అన్నది వేచి చూడాలి.




# బీసీ-ఏ రిజర్వేషన్లలో ముదిరాజులను చేర్చడాన్ని వ్యతిరేకిస్తున్నాం.!

## - గంగపుత్ర సంఘం.!

మహాదేవపూర్ అక్టోబర్ 26 (విజన్ ఆంధ్ర) : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని గంగపుత్ర సంఘం ముదిరాజ్ కులాన్ని బీసీడీ నుండి బీసీఏలోకి మార్చాలని ప్రతిపాదనను మహాదేవపూర్ మండలం గంగపుత్ర సంఘం తీవ్రంగా వ్యతిరేకిస్తుందని సంఘము నాయకులు తెలిపారు. ఈరోజు మహాదేవపూర్ మండలంలోని తాసిల్దార్ కార్యాలయములో వినతి పత్రంను అందజేయడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలోని బీసీఏ గ్రూపులో 7 శాతం రిజర్వేషన్లు గంగపుత్ర,రజక, నాయి బ్రాహ్మణ,వడ్డెర,మేదరి బుడుగ జంగం తో సహా 54 అత్యంత వెనుకబడిన కులాలు ఉన్నాయి. 40 లక్షల జనాభా కలిగిన ముదిరాజ్ కులాన్ని ఈ 7 శాతం లో కలిపితే మా బతుకులు రోడ్డున పడతాయని ఆవేదన వ్యక్తం చేశారు.బీసీ ఏ లోని 54 కులాల పిల్లలు విద్య, ఉద్యోగ అవకాశాలను దెబ్బతింటాయని కావున ప్రభుత్వం ఈ ప్రతిపాదనను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో బీసీఏ లోని 54 కులాలను కలిసి రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలోని మహదేవపూర్ గ్రామ అధ్యక్షులు నాగుల ధర్మయ్య, ఉపాధ్యక్షులు ముద్రగడ శివరాం, కాలేశ్వరం గ్రామ అధ్యక్షులు గోర దేవయ్య,ఉపాధ్యక్షులు తూనూరి శ్రీకాంత్, బెంగుళూరు అధ్యక్షులు కాపరబోయిన మహేష్ ఉపాధ్యక్షులు కాపరబోయిన మధు తదితరులు గంగపుత్రులు పాల్గొన్నారు.

# మల్లారెడ్డి యూనివర్సిటీ గుర్తింపు రద్దు చేయాలి

## - సినిమా ఈవెంట్లతో విద్యార్థుల చదువులకు ఆటంకమా?

## - ఏఐఎస్ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షుడు పుట్ట లక్ష్మణ్ డిమాండ్



బెల్లంపల్లి , అక్టోబర్ 15 విజన్ ఆంధ్ర : ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో అర్హులైన ప్రతి ఓటరు పేరు ఉండేలా చూడాలని, అనర్హుల వివరాలు జాబితాలో లేకుండా పారదర్శకంగా సవరణ ప్రక్రియ చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య సూచించారు. గురువారం బెల్లంపల్లి మండల కేంద్రంలోని 86, 87, 88, 89 పోలింగ్ కేంద్రాల్లో కొనసాగుతున్న ప్రత్యేక శిబిరాలను ఆయన సందర్శించారు. ఓటరు జాబితా సవరణలో భాగంగా అందిన దావాలు, అభ్యంతరాలపై విచారణ ప్రక్రియను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రతి దరఖాస్తును నిబంధనల ప్రకారం పరిశీలించి, అర్హులైన ఓటర్లకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం బెల్లంపల్లి ఈఆర్ఓ కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశానికి హాజరయ్యారు. ఓటరు జాబితా సమగ్ర సవరణలో రాజకీయ పార్టీలు బాధ్యతాయుతంగా సహకరించాలని కోరారు. అర్హులైన ఓటర్ల వివరాలు జాబితాలో నమోదయ్యేలా, అనర్హుల పేర్లు కొనసాగకుండా స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించేందుకు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో పారదర్శకతకు ప్రాధాన్యం ఇవ్వాలని, దావాలు, అభ్యంతరాల పరిష్కారంలో జాప్యం జరగకుండా చూడాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు సంబంధిత ఎన్నికల అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం ప్రభుత్వ పాఠశాలలో అల్పాహార పథకం ప్రారంభం

మహాదేవపూర్ అక్టోబర్ 26 (విజన్ ఆంధ్ర) : కాళేశ్వరం: (జెడ్ పి హెచ్ ఎస్) కాళేశ్వరం ప్రభుత్వ పాఠశాలలో సోమవారం రోజు ఉదయం విద్యార్థుల కోసం రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న అల్పాహార పథకాన్ని ఘనంగా ప్రారంభించారు. గ్రామ సర్పంచ్ శ్రీ వన్నెపు రెడ్డి మోహన్ రెడ్డి, ఉపసర్పంచ్ శ్రీ చెమ్మాల సుధీర్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్‌పర్సన్ శ్రీమతి సుంకరి లక్ష్మి ముఖ్య అతిథులుగా పాల్గొని తమ చేతుల మీదుగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులకు పౌష్టికాహారం అందించడం, వారి ఆరోగ్యాన్ని మెరుగుపరచడం, చదువుపై ఏకాగ్రతను పెంపొందించడం, పాఠశాలకు హాజరును ప్రోత్సహించడం వంటి లక్ష్యాలతో ఈ అల్పాహార పథకం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఈ సందర్భంగా సర్పంచ్ వెన్నపురెడ్డి మోహన్ రెడ్డి పేర్కొన్నారు. విద్యార్థుల శారీరక, మానసిక అభివృద్ధితో పాటు విద్యా ప్రమాణాల మెరుగుదలకు ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని ప్రధానోపాధ్యాయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ దొనికల రాజేందర్, ఉపాధ్యాయ బృందం, క్లస్టర్ రిసోర్స్ పర్సన్లు ( సి ఆర్ పి ఎస్ ) పాల్గొన్నారు.

# మండల ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో గ్రామాలను పర్యటించాలి

మహబూబ్ నగర్ : మండల ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో గ్రామాల్లో పర్యటించాలని,ఆయా గ్రామాల్లో ఎల్.నినో పరిస్థితులపై సమీక్షించాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా సూచించారు.సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో ప్రజావాణి అనంతరం జిల్లా అధికారుల సమన్వయ సమావేశంలో మండల ప్రత్యేక అధికారులతో క్షేత్ర స్థాయిలో పర్యటనలపై సమీక్షించారు.

మండల ప్రత్యేక అధికారులు బుధవారం మండలం లోని గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ కార్యాలయాలు, సంక్షేమ వసతి గృహాలను తనిఖీ చేయడంతోపాటు, తమ శాఖలకు సంబంధించిన కార్యక్రమాల అమలు తీరును పరిశీలించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రతి అధికారి వారంలో కనీసం రెండు నుంచి మూడు గ్రామపంచాయతీలను సందర్శించాలని, ప్రతి నెలా తమకు కేటాయించిన మండలాల్లోని గ్రామాలను క్రమం తప్పకుండా పర్యటించాలని సూచించారు. కేవలం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీని సందర్శించి సరిపెట్టుకోకుండా, మారుమూల గ్రామాలకు వెళ్లి ప్రజల సమస్యలను తెలుసుకోవాలన్నారు. ముఖ్యంగా ఎల్ నీ నో పరిస్థితుల వల్ల గ్రామాలలో త్రాగు నీటి సమస్యలు ఏర్పడే అవకాశం ఉన్నందున ప్రత్యేక అధికారులు వాటి పై దృష్టి సారించి నీటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. క్షేత్రస్థాయి పర్యటనల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠినమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు ప్రణాళిక

ఎల్.నీ.నో వల్ల జిల్లాలో వర్షాభావ పరిస్థితులు ఉన్నందున రానున్న వేసవిలో తాగునీటి కొరత ఏర్పడకుండా ఇప్పటి నుంచే ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామాల్లోని బోరుబావులు, చేతిపంపులు, నీటి సరఫరా వ్యవస్థలు, ఓవర్‌హెడ్ ట్యాంకులు, పైపులైన్లు, కుళాయిల పనితీరును పరిశీలించాలన్నారు. ఎక్కడైనా నీటి లీకేజీలు, వృథా జరుగుతున్నట్లయితే వెంటనే అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.

ప్రతి గ్రామపంచాయతీలో రానున్న ఐదు నుంచి ఆరు నెలల పాటు తాగునీటి అవసరాలను తీర్చేందుకు ఎలాంటి ప్రణాళిక ఉందో పరిశీలించాలన్నారు. అవసరమైనప్పుడు నీటి ట్యాంకర్లను సిద్ధం చేసుకోవడం, వాటిని ఎక్కడి నుంచి నింపాలి, ఏయే గ్రామాలకు సరఫరా చేయాలి, నీటిని ఎక్కడ నిల్వ చేయాలి అనే అంశాలపై ముందస్తు కార్యాచరణ రూపొందించుకోవాలని సూచించారు. నీటి సంరక్షణలో భాగంగా ఇంకుడు గుంతలు, వర్షపు నీటి సంరక్షణ నిర్మాణాలు, వ్యవసాయ క్షేత్రాల్లో ఫామ్ పాండ్ల నిర్మాణం వంటి పనుల పురోగతిని కూడా తనిఖీ చేయాలన్నారు.

ప్రభుత్వ కార్యాలయాలు, వసతి గృహాల్లో నీరు, విద్యుత్ వృథాను అరికట్టాలి

ప్రభుత్వ కార్యాలయాల్లో అవసరం లేనప్పుడు విద్యుత్ దీపాలు, ఫ్యాన్లు, ఏసీలను నిలిపివేయాలని కలెక్టర్ సూచించారు. నీరు, విద్యుత్ వృథాను అరికట్టడం ప్రతి అధికారి బాధ్యతగా భావించాలన్నారు. ఇదే విధానాన్ని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, గురుకులాలు, సంక్షేమ వసతి గృహాల్లో అమలు చేయాలని స్పష్టం చేశారు.

వసతి గృహాల్లో నీటి వినియోగంపై ప్రత్యేక పర్యవేక్షణ ఉండాలని, బోరుబావుల నుంచి అవసరానికి మించి నీటిని వినియోగించకుండా చూడాలని ఆదేశించారు. విద్యుత్, నీటి వృథా నివారణకు అధికారులు స్వయంగా చర్యలు తీసుకోవడంతోపాటు, తమ పరిధిలోని సిబ్బందికి కూడా స్పష్టమైన సూచనలు ఇవ్వాలన్నారు.

పాఠశాలలు, ఆసుపత్రుల్లో సేవల నాణ్యతను పరిశీలించాలి

క్షేత్రస్థాయి పర్యటనల్లో ప్రభుత్వ పాఠశాలలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సామాజిక ఆరోగ్య కేంద్రాలను తప్పనిసరిగా సందర్శించాలని కలెక్టర్ తెలిపారు. వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉన్నారా, ప్రజలకు వైద్య సేవలు సక్రమంగా అందుతున్నాయా అనే అంశాలను పరిశీలించాలన్నారు.

మధ్యాహ్న భోజన పథకం అమలులో ఆహార నాణ్యత, పరిశుభ్రతను తనిఖీ చేయాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలకు పౌష్టికాహారం సక్రమంగా అందిస్తున్నారా, పరిశుభ్రత పాటిస్తున్నారా అనే విషయాలను పరిశీలించి, లోపాలు గుర్తిస్తే వెంటనే సరిదిద్దేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించినప్పుడు తమ శాఖకు సంబంధించిన కార్యక్రమాలతోపాటు గ్రామంలోని ఇతర ప్రభుత్వ సేవల పనితీరును కూడా పరిశీలించాలని తెలిపారు. గ్రామస్థుల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకోవాలన్నారు.

అధికారులు కార్యాలయాలకే పరిమితం కాకుండా ప్రజలకు అందుబాటులో ఉండాలని, తమ అనుభవాన్ని ఉపయోగించి బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. క్షేత్రస్థాయి పర్యటనలపై ఇకపై జరిగే సమీక్షల్లో వివరాలను పరిశీలిస్తామని, ఆదేశాలను నిర్లక్ష్యం చేసే అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు..

ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి. మధుసూదన్ నాయక్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియ డి. ఆర్.ఓ ఎ.నిర్మల, జెడ్.పి.సి.ఈ.ఓ, ఇన్చార్జి డి. పి.ఓ వెంకట రెడ్డి, డి.ఆర్.డి.ఓ నర్సింహులు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## హాలో నేతకాని.. ఛలో ఉస్మానియా'కు మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య మద్దతు...



బెల్లంపల్లి, అక్టోబర్ 26 (విజన్ ఆంధ్ర) : నవంబర్ 15న హైదరాబాద్ ఉస్మానియా విశ్వవిద్యాలయంలో నిర్వహించనున్న 'హాలో నేతకాని.. ఛలో ఉస్మానియా' కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య మద్దతు ప్రకటించారు. వర్గీకరణ అంశంలో నేతకాని సమాజానికి జరిగిన అన్యాయంపై చేపడుతున్న ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమ ప్రతినిధులు సాయిని ప్రసాద్ నేతృత్వంలో చిన్నయ్యను కలిసి వివరాలు వెల్లడించారు. అనంతరం కార్యక్రమ చైర్మన్ ప్రొఫెసర్ జాడి ముసలయ్యతో ఫోన్‌లో మాట్లాడారు. జాతి ప్రయోజనాల కోసం చేపట్టే కార్యక్రమాలకు అండగా ఉంటానని తెలిపారు. కార్యక్రమంలో డైరెక్టర్ తాళ్లపల్లి రాజేశ్వర్, వైస్ చైర్మన్ బోర్లకుంట ప్రభుదాస్, కో-కన్వీనర్ జాడి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# ఫైళ్ల పరిష్కారంలో జాప్యం లేకుండా చూడాలి

**- రికార్డుల నిర్వహణ పక్కాగా ఉండాలి: జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా**

**- కలెక్టరేట్ రికార్డు రూమ్, 'హెచ్', 'ఏ' సెక్షన్లలో ఆకస్మిక తనిఖీలు**

మహబూబ్‌నగర్: కలెక్టరేట్‌లో ఫైళ్ల పరిష్కారంలో వేగం పెంచడంతో పాటు రికార్డుల నిర్వహణ పక్కాగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని రికార్డు రూమ్‌తో పాటు 'హెచ్', 'ఏ' సెక్షన్లను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేసి, రికార్డుల నిర్వహణ, ఫైళ్ల కదలిక, ఇన్‌వార్డ్, అవుట్‌వార్డ్ రిజిస్టర్ల నమోదును పరిశీలించారు.

కలెక్టరేట్ గ్రౌండ్ ఫ్లోర్‌లోని రికార్డు రూమ్‌ను సందర్శించిన కలెక్టర్ రికార్డుల భద్రత, వర్గీకరణ, నిర్వహణ తీరును తనిఖీ చేశారు. రికార్డులను క్రమపద్ధతిలో భద్రపరచాలని, అవసరమైన సమయంలో సంబంధిత దస్త్రాలు సులభంగా అందుబాటులో ఉండేలా చూడాలని సిబ్బందికి సూచించారు. రికార్డుల నిర్వహణలో నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు.

అనంతరం 'హెచ్', 'ఏ' సెక్షన్లలో ఫైళ్ల కదలికలను పరిశీలించి, ఇన్‌వార్డ్, అవుట్‌వార్డ్ రిజిస్టర్లలో నమోదైన వివరాలను తనిఖీ చేశారు. కార్యాలయానికి వచ్చే దరఖాస్తులు, వివిధ అంశాలకు సంబంధించిన ఫైళ్ల పరిష్కారంలో అనుసరిస్తున్న విధానాలపై ఆరా తీశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే దరఖాస్తులు, ఫైళ్లను పెండింగ్‌లో ఉంచకుండా నిర్ణీత సమయంలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.



ప్రతి ఫైల్ కదలికను సక్రమంగా నమోదు చేయాలని, రిజిస్టర్లను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని సూచించారు. కార్యాలయ నిర్వహణలో పారదర్శకత, జవాబుదారీతనం పాటిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని తెలిపారు. అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ విధుల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు.

ఈ తనిఖీల్లో జిల్లా రెవెన్యూ అధికారి ఎ. నిర్మల,కలెక్టరేట్ ఏ .ఓ.సువర్ణ రాజ్, సంబంధిత అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియను గడువులోగా పూర్తి చేయాలి

**- ఓటరు దరఖాస్తుల పరిష్కారం, రికార్డుల నిర్వహణపై ప్రత్యేక దృష్టి.**

**- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**

మెదక్, అక్టోబర్ 26:(విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి ) : ఎస్ఐఆర్--2026 ప్రక్రియను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించారు. ఓటరు దరఖాస్తుల పరిష్కారం, సంబంధిత రికార్డుల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.

సోమవారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఎస్ఐఆర్--2026 కార్యక్రమంపై సమీక్షించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు మెదక్ సమీకృత కలెక్టరేట్ కార్యాలయ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రతిమా సింగ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఎస్ఐఆర్‌కు సంబంధించిన అన్ని నోటీసులపై ప్రక్రియను వచ్చే వారంలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. అనర్హులుగా గుర్తించిన ఓటర్ల జాబితాకు సంబంధించిన



వివరాలను తగిన ఆధారాలతో సక్రమంగా నమోదు చేయాలని సూచించారు. ఎస్ఐఆర్‌లో తిరస్కరణ కేసులకు సంబంధించి, తిరస్కరణకు గల కారణాలను స్పష్టంగా పేర్కొంటూ తప్పనిసరిగా స్పీకింగ్ ఆర్డర్ జారీ చేయాలని ఆదేశించారు.

ఫారం--6, ఫారం--7, ఫారం--8 దరఖాస్తులను నవంబర్ 5లోగా పరిష్కరించాలని స్పష్టం చేశారు. బూత్‌స్థాయి అధికారులు, సహాయ ఎన్నికల నమోదు అధికారులు తమ కార్యాలయాల్లో ఎస్ఐఆర్--2026కు సంబంధించిన రికార్డులను పకడ్బందీగా నిర్వహించి భద్రపరచాలని ఆదేశించారు. శాసనమండలి నియోజకవర్గ ఓటర్ల జాబితా తయారీ ప్రక్రియలో పారదర్శకత పాటించాలని సూచించారు. ఫారం--18 దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని తెలిపారు. శాసనమండలి ఎన్నికలకు సంబంధించిన నివేదికను పత్రికలు, ప్రసార మాధ్యమాలకు అందించాలని సూచించారు. సహాయ ఎన్నికల నమోదు అధికారులు, నియమిత అధికారుల కార్యాలయాల్లోని నోటీసు బోర్డులపై ఆ నివేదికను ప్రదర్శించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులను సత్వరం పరిష్కరించాలి

## - జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా

మహబూబ్‌నగర్ : ప్రజావాణిలో అందిన ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి, క్షేత్రస్థాయిలో విచారణ జరిపి సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అధికారులను ఆదేశించారు.

సోమవారం మహబూబ్‌నగర్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి. మధుసూధన్ నాయక్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియతో కలిసి కలెక్టర్ ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా అర్జీదారుల సమస్యలను సావధానంగా విని, ప్రతి ఫిర్యాదును పరిశీలించి నిబంధనల ప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. ప్రజావాణి దరఖాస్తులను అధికారులు నిర్లక్ష్యం చేయకుండా, వాటిలోని అంశాలను పూర్తిగా అర్థం చేసుకొని క్షేత్రస్థాయిలో పరిశీలించి నిర్ణీత సమయంలో పరిష్కరించాలని సూచించారు.

ప్రజావాణిలో రెవెన్యూ, మున్సిపల్, పంచాయతీరాజ్, నీటిపారుదల, సంక్షేమం, వ్యవసాయం, పౌరసరఫరాలు, భూ సర్వే--రికార్డులు,



గృహ నిర్మాణం, రవాణా, పోలీసు, గిరిజన అభివృద్ధి, విద్యుత్, విద్య, వైద్య ఆరోగ్యం, గనులు, అటవీ, గ్రామీణాభివృద్ధి తదితర శాఖలకు సంబంధించిన మొత్తం 106 వినతులను అధికారులు స్వీకరించారు.

బ్యాక్‌లాగ్ ఖాళీల వివరాలను వెంటనే సమర్పించాలి

ప్రజావాణి అనంతరం జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా మాట్లాడుతూ, అన్ని శాఖల్లో ఉన్న బ్యాక్‌లాగ్ ఖాళీల వివరాలను ర వెంటనే సమర్పించాలని ఆదేశించారు

అలాగే కారుణ్య నియామకాల కు సంబంధించి

ప్రతి శాఖలో మంజూరైన పోస్టులు, ఖాళీగా ఉన్న పోస్టులు, వాటికి సంబంధించిన రోస్టర్ వివరాలను స్పష్టంగా నమోదు చేయాలని తెలిపారు..

అన్ని శాఖల అధికారులు తమ కార్యాలయాల్లోని సిబ్బంది వివరాలు, ఖాళీల స్థితిగతులు, రోస్టర్ పాయింట్లను సరిచూసుకుని, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నివేదికలు పంపాలని స్పష్టం చేశారు. రోస్టర్ నిర్వహణలో గతంలో ఏవైనా లోపాలు ఉంటే వాటిని సరిదిద్దుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎ. నిర్మల, జెడ్ . పి.సి.ఈ.ఓ, ఇన్‌చార్జి డి.పి.ఓ వెంకట్‌రెడ్డి, డి . ఆర్.డి.ఓ నర్సింహులు, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి

- వృద్ధుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాలి
- ఫిర్యాదుదారుల సమస్యలను నేరుగా విన్న జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు ఐపీఎస్

మెదక్,అక్టోబర్ 26:(విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి ) : మెదక్: ప్రజావాణిలో అందిన ప్రతి ఫిర్యాదుపై నిష్పక్షపాతంగా విచారణ జరిపి బాధితులకు సత్వర న్యాయం అందించాలని మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు ఐపీఎస్ పోలీసు అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులను స్వీకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. భూ వివాదాలు, కుటుంబ సమస్యలు, ఆర్థిక మోసాలు, వేధింపులకు సంబంధించిన ఫిర్యాదులను పరిశీలించి, ఆయా సమస్యలపై సమగ్ర విచారణ చేపట్టి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం చేయకుండా, విచారణ పురోగతిని బాధితులకు ఎప్పటికప్పుడు తెలియజేయాలని స్పష్టం చేశారు.

వృద్ధుల పట్ల నిర్లక్ష్యం, వేధింపులకు పాల్పడితే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. వృద్ధుల సమస్యలపై ప్రత్యేక



దృష్టి సారించి, వారి ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు నాణ్యమైన పోలీసు సేవలు అందించడమే లక్ష్యంగా అధికారులు పనిచేయాలని ఎస్పీ సూచించారు. ప్రతి ఫిర్యాదును బాధ్యతగా తీసుకుని పారదర్శకత, జవాబుదారీతనంతో వ్యవహరిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆదేశించారు.



## చౌటకూర్‌లో ఘనంగా మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు

### ఎంపీడీవో కే. శంకర్ ఆధ్వర్యంలో నివాళు లర్పించిన అధికారులు

చౌటకూర్ సంగారెడ్డి జిల్లాలో చౌటకూర్ మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు మహర్షి వాల్మీకి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవో కే. శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పాల్గొని మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మహర్షి వాల్మీకి జీవిత చరిత్ర, ఆయన రచించిన రామాయణ మహాకావ్యం, సమాజానికి అందించిన గొప్ప సందేశాలను స్మరించుకున్నారు. భారతీయ సాహిత్యంలో మహర్షి వాల్మీకి చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆయన జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ నాగసాయి, ఎంఈఓ అనురాధ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అమృతవాణి, ఏపీఓ రామ్మోహన్, జూనియర్ సహాయకురాలు కే. శైలజ, కంప్యూటర్ ఆపరేటర్ వహీద్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరుతడి పంటల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలి

### మండల వ్యవసాయ అధికారి హరికృష్ణ

సిర్గాపూర్ విజన్ ఆంధ్ర అక్టోబర్ 26 : రానున్న పంటల సాగులో రైతులు ప్రస్తుత వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ఆరుతడి పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలని సిర్గాపూర్ మండల వ్యవసాయ అధికారి హరికృష్ణ సూచించారు. సోమవారం మండలంలోని సంగం గ్రామంలో రైతులకు పంటల సాగుపై అవగాహన కల్పిస్తూ, ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతంలో మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉన్నందున ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.

వరి సాగుకు బదులుగా కంది, పెసర, మినుము, జొన్న, సజ్జ, వేరుశనగ వంటి తక్కువ నీటితో పండే పంటలను ఎంచుకోవాలని సూచించారు. స్థానిక నేల స్వభావం, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటలను సాగు చేయాలన్నారు. ముఖ్యంగా వర్షాధార ప్రాంతాల్లో నీటి లభ్యతను అంచనా వేసుకొని వరి సాగుకు బదులుగా ఆరుతడి పంటలను ఎంచుకోవడం ద్వారా నీటిని పొదుపు చేయడంతో పాటు పంట నష్టాల ముప్పును తగ్గించుకోవచ్చని వివరించారు.

రైతులు పంట మార్పిడిని పాటిస్తూ, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా సాగు ప్రణాళికలను రూపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి భాస్కర్‌తో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.



# వాల్మీకి జీవితం ఆదర్శనీయం

### జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు

### జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్



మెదక్, అక్టోబర్ 26:(విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి ) మహర్షి వాల్మీకి జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన వాల్మీకి జయంతి వేడుకల్లో ఆయన పాల్గొని మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. పురాణ కథనాల ప్రకారం, తొలినాళ్లలో రత్నాకరుడిగా దారి దోపిడీలకు పాల్పడిన వాల్మీకి, సప్తర్షుల బోధనలతో ఆత్మపరిశీలన చేసుకుని తన జీవితాన్ని మార్చుకున్నారని తెలిపారు. అనంతరం కఠోర తపస్సుతో మహర్షిగా ఎదిగి, ఆదికావ్యమైన రామాయణాన్ని రచించి ప్రపంచానికి ధర్మం, సత్యం, న్యాయం, మానవతా విలువలను చాటిచెప్పారని పేర్కొన్నారు. మనిషి తన తప్పులను గుర్తించి సన్మార్గంలో నడవాలని సంకల్పించుకుంటే జీవితంలో గొప్ప మార్పు సాధ్యమవుతుందని వాల్మీకి జీవితం నిరూపిస్తోందన్నారు. ప్రతి ఒక్కరూ ఆయన బోధనలను ఆదర్శంగా తీసుకుని సత్ప్రవర్తనతో సమాజ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, ఐపీఎస్, డీఎస్పీ రంగనాథ్, ఆర్ఐ శైలేందర్, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# మోర్తాడ్ ఆసుపత్రి అంటే ఆసుపత్రే అంటున్న ప్రజలు

మోర్తాడ్ అక్టోబర్ 26(ఆంధ్ర విజన్) : నిజామాబాదు జిల్లా మోర్తాడ్ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసూతి తల్లులకు ఆదరణ లభిస్తుందని మోర్తాడ్ మండల ప్రజలే కాకుండా కమ్మర్పల్లి మండల ప్రజలు వాపోతున్నారు, ఇందుకు సంబంధించిన వివ రాలు ఎలా ఉన్నాయి, సోమవారం రోజు నిండు గర్భిణీ స్త్రీ జిల్లాలోని కార్పొరేట్ ఆసుపత్రిలకు వెళ్లకుండా మోర్తాడ్ లో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవ నిమిత్తం అడ్మిట్ కాగా స్థానిక డాక్టర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని నార్మల్ డెలివరీ చేయడంతో స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు ఒకప్పుడు “ నేను రాను బిడ్డో సర్కారు దావా ఖానకు “ ప్రస్తుతం ట్రెండ్ మారింది, “నేను వెళ్తా అయ్యా సర్కారు దవాఖానకు “ అనే ధోరణి ప్రజల్లో ఉంది.ఏది ఏమైనా మోర్తాడ్ ప్రభుత్వ ఆసుపత్రి అంటే ఆసుపత్రే అనే ధోరణి ప్రజల్లో ఉంది.ఇది ఇలా ఉండగా నేడు కార్పొరేట్ ఆసుపత్రుల పరిస్థితి చూస్తే సామాన్య మాన వులకు భయం వేస్తూ ఉంది ఎందుకు కారణాలు ఇలా ఉన్నాయి.

జాగ్రత్త....! జాగ్రత్త....! జాగ్రత్త....!

మిత్రులారా హాస్పిటల్... అది ఎలాంటి దైనా ఔట్ పేషెంట్ గా సేవలు పొందండి. సెకండ్ “పీనియన్” తీసుకోండి. ఊరకే జొరబడ వద్దు.



అత్యంత మోసపూరిత వ్యవస్థ వైద్యం. కారణం ఫ్యామిలీ డాక్టర్స్ పద్ధతి పోయింది. ప్రతీ దానికీ కార్పొరేట్ హాస్పిటల్ లోకి పోవడం కరె క్టు కాదు

# రేగోడు ప్రజా వాణిలో ఐదు దరఖాస్తులు



**- రెవెన్యూ సర్వే కోసం మూడు దరఖాస్తులు.**
**- టీ.లింగంపల్లి గ్రామంలో బోర్లు వేయాలని వినతి.**
**- కొండాపూర్ లో సెల్ టవర్ కోసం వినతి.**

మెదక్ /రేగోడ్ అక్టోబర్ 26(విజన్ ఆంధ్ర ) : రేగోడ్ మండలంలో ప్రజా వాణిలో మొత్తం ఐదు దరఖాస్తులు వచ్చినట్లు ఎంపిడిఓ శ్రీనివాస్ తెలిపారు. ఇందులో రెవెన్యూ సర్వే కోసం మూడు దరఖాస్తులు,కొండాపూర్ గ్రామంలో సెల్ టవర్ కోసం ఒక వినతి,టీ.లింగంపల్లి గ్రామంలో ప్రజల నీటి అవసరాలకోసం రెండు బోర్లను మంజూరు చేయాలని సోమవారం ప్రజావాణిలో సర్పంచ్ కొనదొడ్డి ఆనందం ఎంపీడీఓ శ్రీనివాస్ కు వినతి పత్రం అందజేశారు.ప్రజలకు నీటిని అందించేందుకు అవసరం ఉన్నచోట్ల బోర్లను వేసేందుకు ఎంపిడిఓ సానుకూలంగా స్పందించారని సర్పంచ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ డైరెక్టర్ శివాజీ రావు, గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చంద్రయ్య పాల్గొన్నారు.

# ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

మెదక్, అక్టోబర్ 26:(విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి ) : ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి అందిన ఫిర్యాదులకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ, వాటిని క్షుణ్ణంగా పరిశీలించి నిబంధనల ప్రకారం సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ,అదనపు కలెక్టర్ నగేష్ తో కలిసి వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు.
ఈ సందర్భంగా ఫిర్యాదుదారుల సమస్యలను అడిగి తెలుసుకుని, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు.
ప్రజావాణికి వచ్చే ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించాలని, సమస్యకు సంబంధించిన వివరాలను నిర్ధారించుకుని నిబంధనల మేరకు పరిష్కరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు.
ఫిర్యాదుల పరిష్కారంలో అనవసర జాప్యం చేయకుండా, బాధితులకు




సత్వర న్యాయం జరిగేలా అధికారులు బాధ్యతతో వ్యవహరించాలని ఆదేశించారు.
ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 69 ఫిర్యాదులు అందినట్లు అధికారులు తెలిపారు. అందులో భూ భారతి 26,ఇందిరమ్మ ఇండ్లు 07,పెన్షన్ 01,ఇతర 35 మొత్తం 69 అందాయన్నారు.
ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# మహబూబ్‌నగర్ ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి

మహబూబ్‌నగర్, కలెక్టరేట్‌లోని ఎన్.ఐ.సి కాన్ఫరెన్స్ హాల్‌లో సోమవారం బి.సి. సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వాల్మీకి మహర్షి జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తావాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో
డీఆర్ఓ నిర్మల, జిల్లా బీసీ అభివృద్ధి అధికారి విష్ణు నందన్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ అనుమిత్ర, ముదిరాజ్ సంఘం నాయకుడు మెట్టుకాడి ప్రభాకర్ తదితరులు



# కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ మార్చాల పర్యటన

## - పాఠశాల తనిఖీ, రైతు పొలాల పరిశీలన, ఇందిరమ్మ ఇళ్ల సందర్శన!

## - అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం - పశుసంవర్ధకశాఖ ఏవో సస్పెన్షన్, ఏఈవో కు షోకాజ్!

తెలంగాణ స్టేట్ బ్యూరో, విజన్ ఆంధ్ర, అక్టోబర్ 26: నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ సోమవారం కల్వకుర్తి నియోజకవర్గం పరిధిలోని మార్చాల గ్రామంలో పర్యటించి, పాఠశాల నుండి పొలం వరకు, ఇందిరమ్మ ఇంటి నుండి కాటన్ మిల్లు వరకు అన్నింటినీ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.
ఈ పర్యటనలో పాఠశాల విద్యా ప్రమాణాలు, రైతుల సంక్షేమ పథకాలు, ఇందిరమ్మ ఇళ్లు, అంగన్వాడీ, కాటన్ మిల్లులపై కలెక్టర్ స్వయంగా ఆరా తీశారు.

పాఠశాల సందర్శన – విద్యా ప్రమాణాలపై ఆరా!

ముందుగా కలెక్టర్ మార్చాల గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను సందర్శించి పాఠశాల వాతావరణాన్ని పరిశీలించారు.
పాఠశాలలో మొత్తం ఆరుగురు ఉపాధ్యాయులు పనిచేస్తున్నారని, విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పెంచేందుకు ప్రత్యేక శ్రద్ధతో బోధన నిర్వహిస్తున్నామని ఉపాధ్యాయులు కలెక్టర్‌కు వివరించారు.
ప్రస్తుత విద్యా సంవత్సరంలో కొత్తగా 54 మంది విద్యార్థులు చేరడంతో ప్రస్తుతం మొత్తం 106 మంది విద్యనభ్యసిస్తున్నారని తెలిపారు. ఈ పాఠశాలలో చదివిన ఆరుగురు విద్యార్థులు గురుకుల పాఠశాలల్లో ప్రవేశాలు పొందినట్లు వివరించారు.
స్థానిక పాఠశాలలో నాణ్యమైన విద్య అందుతుండటంతో విద్యార్థులు ఇక్కడే చదువుకోవడానికి ఆసక్తి చూపుతున్నారని, మధ్యాహ్న భోజనానికి కిచెన్ గార్డెన్ ద్వారా పండించిన కూరగాయలు, ఆకుకూరలు ఉపయోగిస్తున్నట్లు, దాతల సహకారంతో విద్యార్థులు సౌకర్యవంతంగా కూర్చునేందుకు షెడ్ను ఏర్పాటు చేసినట్లు ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ కలెక్టర్‌కు తెలిపారు.

రైతులకు పథకాలపై అవగాహన లేదని కలెక్టర్ ఆగ్రహం!

అనంతరం కలెక్టర్ మార్చాల గ్రామంలోని రైతు తాజుద్దీన్ వ్యవసాయ పొలంలో ఏర్పాటు చేసుకున్న ఫిషామ్ పాండ్‌లను, ఆ తర్వాత రైతు కృష్ణయ్య మూడున్నర ఎకరాల్లో నిర్వహిస్తున్న డైరీ ఫామ్‌ను పరిశీలించారు.
డైరీ ఫామ్‌లో పశువులకు అవసరమైన పచ్చిమేత కోసం గడ్డి విత్తనాలను ఎక్కడి నుంచి తెస్తున్నారని కలెక్టర్ ప్రశ్నించగా, తాము ప్రైవేటుగా కొనుగోలు చేస్తున్నామని రైతు సమాధానమిచ్చారు.
దీనిపై స్పందించిన కలెక్టర్, ప్రభుత్వం పశుసంవర్ధక శాఖ ద్వారా 75 శాతం సబ్సిడీపై గడ్డి విత్తనాలు సరఫరా చేస్తున్నప్పుడు ప్రైవేటుగా ఎందుకు కొంటున్నారని ప్రశ్నించారు. అందుకు రైతు, "ప్రభుత్వం నుంచి సబ్సిడీపై గడ్డి విత్తనాలు అందుబాటులో ఉన్న విషయం తమకు తెలియదు, అధికారులు ఎవరూ చెప్పలేదు" అని చెప్పడంతో కలెక్టర్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు.
విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన మండల పశుసంవర్ధక శాఖ ఏవో డాక్టర్ నాగరాజును సస్పెండ్ చేయాలని కలెక్టర్ అక్కడికక్కడే ఆదేశాలు జారీ చేశారు. అలాగే వ్యవసాయ శాఖ ఏఈఓ సురేష్‌కు షోకాజ్ నోటీస్ జారీ చేయాలని ఆదేశించారు.
ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి రైతుకు చేరేలా అధికారులు కృషి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

ఇందిరమ్మ ఇళ్లు, అంగన్వాడీ, కాటన్ మిల్లు పరిశీలన!

అనంతరం కలెక్టర్ ఆవంచ వెంకటయ్యకు మంజూరైన ఇందిరమ్మ ఇంటిని సందర్శించారు. ఇంటి నిర్మాణం పూర్తయి, లబ్ధిదారుడు నివాసం ఉంటున్న తీరును పరిశీలించి, బిల్లుల వివరాలు అడిగి



తెలుసుకున్నారు. ఇప్పటివరకు బిల్లులన్నీ మంజూరయ్యాయని, ఫైనల్ బిల్లు మాత్రం పెండింగ్‌లో ఉందని వెంకటయ్య చెప్పడంతో, దాని మంజూరుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.
ఆ తర్వాత గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి, చిన్నారులకు అందిస్తున్న పౌష్టికాహారం, హాజరు తదితర అంశాలను పరిశీలించి, కేంద్రం నిర్వహణపై శ్రద్ధ తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. చివరగా గ్రామ పరిధిలోని బాలాజీ కాటన్ మిల్లును సందర్శించి, రైతుల నుంచి ప్రతిరోజూ ఎంత పత్తి సేకరిస్తున్నారు, దానిని మిల్లులో ఏ విధంగా ప్రాసెస్ చేస్తున్నారనే వివరాలను మిల్లు యజమాని, సిబ్బందితో చర్చించి తెలుసుకున్నారు.
ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట సర్పంచ్ తలసాని కృష్ణారెడ్డి, ఎమ్మార్వో ఇబ్రహీం, ఎంపీడీవో యాదయ్య, పంచాయతీ సెక్రెటరీ రమేష్, ప్రజాప్రతినిధులు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# వాల్మీకి రచించిన రామాయణం ప్రపంచానికి ఆదర్శం

## - భాజపా జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర గౌడ్

మంచిర్యాల (ప్రతినిధి) అక్టోబర్ 26 విజన్ ఆంధ్ర వాల్మీకి రచించిన రామాయణం ప్రపంచంలోనే ప్రతి వ్యక్తికి ఆదర్శంగా నిలిచిందని... జల్ జమీన్ జంగల్ కోసం పోరాటం చేసిన ఆదివాసి బిడ్డ కొమరం భీమ్ పోరాట స్ఫూర్తి భారత దేశ ప్రజలకు ఆదర్శమని భారతీయ జనతా పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ కొనియాడారు

సోమవారం భారతీయ జనతా పార్టీ మంచిర్యాల జిల్లా కార్యాలయంలో ఎస్సీ, ఎస్టీ మోర్చాల ఆధ్వర్యంలో రామాయణ మహా కావ్య రచయిత వాల్మీకి మహర్షి జయంతి మరియు తెలంగాణ ఆదివాసీల పోరాట బిడ్డ కొమరం భీమ్ గారి వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర గౌడ్ హాజరై చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర గౌడ్ మాట్లాడుతూ... బహుజన వర్గాల్లో పుట్టి రామాయణాన్ని రచించి భారతదేశంలో చరిత్ర సృష్టించినటువంటి వ్యక్తి వాల్మీకి



మహర్షి అని ఆయన కొనియాడారు. చాలామంది ఎస్సీ ఎస్టీ గురువులు ఈ యొక్క సమాజాన్ని శాసించారని వారికి ఘనంగా నివాళులు అర్పిస్తున్నాము అని ఆయన తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రంలో జల్ జంగల్ జమీన్ కోసం పోరాడినటువంటి ఆదివాసి పోరాట యోధులు కొమరం భీమ్ అని, ఆదివాసీలకు పరిపూర్ణ హక్కులు సాధించేవరకు పోరాడినటువంటి వ్యక్తి కొమరం భీమ్ అని,చరిత్రలో ఆయన చిరస్థాయిగా నిలిచిపోతారని తెలియజేశారు. బ్రిటిష్ సామ్రాజ్యానికి ఎదురొడ్డి పోరాడినటువంటి ఆయన పోరాట తెగువ ఆదివాసి బిడ్డలలో ఉందని ఆయన తెలియజేశారు. ఇలాంటి గొప్ప వ్యక్తులను స్మరించుకోవడం చాలా ఆనందదాయకమని వారి అడుగుజాడలలో ప్రతి ఒక్కరు నడవాలని ఆయన పిలుపునిచ్చారు.

బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దుర్గం అశోక్ మాట్లాడుతూ... బోయ కుటుంబంలో జన్మించినటువంటి వాల్మీకి రామాయణం రచించి గొప్ప వ్యక్తిగా కీర్తి గడించారు అని ఆయన తెలియజేశారు. ఆదివాసి బిడ్డగా కొమరం భీమ్ జల్ జంగల్ జమీన్ కోసం పోరాటం చేసి ఆదివాసి హక్కుల కోసం నిరంతరం బ్రిటిష్ సామ్రాజ్యాన్ని ఎదిరించి నిలిచిన వ్యక్తిగా ఆయనను కొనియాడారు. చరిత్రలో వీరు ఇరువురు చిరస్థాయిగా నిలిచిపోతారని పోరాటాలకు పుట్టిన గడ్డ ఆదిలాబాద్ జిల్లా అని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి తెలంగాణ రాష్ట్ర మీడియా ప్యానెల్ లిస్ట్ ఆంజనే యులు, జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి, జిల్లా ఉపాధ్యక్షులు వెంకటకృష్ణ, జిల్లా అధికార ప్రతినిధి రాకేష్ రెన్వా,ఎస్టి మోర్చా అధ్యక్షులు ప్రేమ్ సింగ్, మండల అధ్యక్షులు రాజ్ కుమార్, శ్రీశైలం, ఎస్సీ మోర్చ నాయకులు రాజన్న, వెంకటేష్,పవన్, బీసీ మోర్చా ఉపాధ్యక్షులు హరికృష్ణ, కోటపల్లి మాజీ ఎంపీపీ రామన్న, కాసేటి నాగేశ్వరరావు కార్పొరేటర్ గా పోటీ చేసిన అభ్యర్థులు మరియు బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

---

## పోలీస్ అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం

### – ఎస్ఐ గుర్రం ఉదయ్ కిరణ్

జన్నారం, అక్టోబర్ 26 (విజన్ ఆంధ్ర) : పోలీస్ అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం అని జన్నారం ఎస్ఐ గుర్రం ఉదయ్ కిరణ్ అన్నారు. పోలీస్ అమరవీరుల వారోత్సవాలలో భాగంగా విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీస్ అమరవీరుల సేవలను స్మరించుకొంటు సోమవా రం రోజు రాత్రి మండల కేంద్రంలోని ధర్మారం చౌర స్తా నుండి తెలంగాణ తల్లి విగ్రహం వరకు పోలీసు లు క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భం గా ఎస్ఐ గుర్రం ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ దేశ రక్షణలో పోలీసుల పాత్ర కీలకమని విధి నిర్వహణ లో ప్రాణాలు కోల్పోయిన పోలీస్ అమర వీరులకు జోహార్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, యువకులు తదితరులు పాల్గొన్నారు



## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్ల నమోదు, ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతం చేయాలి

### రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి

మహబూబ్‌నగర్ : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఓటర్ల నమోదు ప్రక్రియను వేగవంతం చేయడంతో పాటు, జిల్లాల్లో కొనసాగుతున్న ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. సోమవారం హైదరాబాద్ నుంచి ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు, ఎన్నికల అధికారులతో సమీక్ష నిర్వహించారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ల నమోదు, దరఖాస్తుల పరిశీలన, పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం తో పాటు ఓటర్ల నమోదు చివరి తేదీ 6.11.2026 ఉన్నందున రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ, నమోదుపై ప్రజల్లో అవగాహన పెంచాలని తెలిపారు. క్షీరాంం తెలుగులో మరియు ఇంగ్లీష్ లో ప్రింట్ మీడియా లో పబ్లిష్ చేయమన్నారు.

ఓటరు నమోదు కోసం అందిన దరఖాస్తులను నిర్దేశిత నిబంధనల ప్రకారం పరిశీలించి, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన



పరిష్కరించాలని ఆదేశించారు. దరఖాస్తుల పరిశీలనలో విద్యార్హత ధ్రువపత్రాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, అవసరమైన సందర్భాల్లో అసలు ధ్రువపత్రాలను పరిశీలించి నిర్ధారించుకోవాలని సూచించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి. మధుసూదన్ నాయక్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియ, జిల్లా రెవెన్యూ అధికారి నవీన్, ఎన్నికల విభాగం డీటీ జఫర్, మహబూబ్‌నగర్ అర్బన్ తహసీల్దార్, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

---

# విద్యార్థుల భవిష్యత్తుకు సైకిళ్ల బహుమతి..!

**- సొంత నిధులతో 30 మంది విద్యార్థులకు ఉచిత సైకిళ్లు పంపిణీ చేసిన గుంతపల్లి సర్పంచ్ పడమటి అనంత్ రెడ్డి**

**-విద్యాభివృద్ధికి విశేష కృషి.. సేవా కార్యక్రమాల్లో ముందంజ..**

**- సర్పంచ్‌పై గ్రామస్తుల ప్రశంసల జల్లు**

కొండాపూర్ విజన్ ఆంధ్ర అక్టోబర్ 26 : విద్యార్థుల భవిష్యత్తే లక్ష్యంగా.. పేద విద్యార్థుల చదువుకు అండగా నిలుస్తూ గుంతపల్లి సర్పంచ్ పడమటి అనంత్ రెడ్డి తన సేవా దృక్పథాన్ని చాటుకున్నారు. పాఠశాలలకు వెళ్లేందుకు విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను గుర్తించి, తన సొంత నిధులతో 30 మంది విద్యార్థులకు ఉచితంగా సైకిళ్లు పంపిణీ చేసి పలువురి ప్రశంసలు అందుకున్నారు. ప్రజాప్రతినిధిగా గ్రామాభివృద్ధితో పాటు విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వడం అభినందనీయమని గ్రామస్తులు కొనియాడారు.

చెర్ల గోపులారం గ్రామం నుంచి మల్లేపల్లి, తేర్పోల్ ప్రభుత్వ పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు ప్రతిరోజూ కాలినడకన ప్రయాణిస్తూ ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని పడమటి అనంత్ రెడ్డి గుర్తించారు. విద్యార్థుల ప్రయాణ కష్టాలను తగ్గించి, వారు సకాలంలో పాఠశాలలకు చేరుకునేలా చేయాలనే ఉద్దేశంతో సోమవారం తన సొంత నిధులతో 30 మంది విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రుల్లో ఆనందం



వ్యక్తమైంది.

**విద్యార్థుల చదువుకు అండగా సర్పంచ్!**

ఈ సందర్భంగా పడమటి అనంత్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలన్నదే తన ఆకాంక్ష అని తెలిపారు. ఆర్థిక పరిస్థితులు, ప్రయాణ ఇబ్బందుల కారణంగా విద్యార్థుల చదువుకు ఆటంకం కలగకూడదని పేర్కొన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని, తమ గ్రామానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. గ్రామంలో విద్యాభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తూనే ఉ ంటానని తెలిపారు.

**సేవా కార్యక్రమాల్లో ముందుండే నాయకుడు**

పడమటి అనంత్ రెడ్డి గతంలోనూ మల్లేపల్లి ప్రభుత్వ పాఠశాలకు వెళ్లే విద్యార్థులకు ఉచితంగా సైకిళ్లు పంపిణీ చేసినట్లు గ్రామస్తులు గుర్తుచేశారు. చెర్ల గోపులారం గ్రామంలో పేదలకు ఆర్థిక సహాయం అందించడం, అనారోగ్యంతో ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న వారిని ఆదుకోవడం, కరోనా సమయంలో సహాయ సహకారాలు అందించడం వంటి పలు సేవా కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. శుభకార్యాల సందర్భాల్లోనూ తన వంతుగా ఆర్థిక సహాయం అందిస్తూ ప్రజలకు అండగా నిలిచారని ప్రశంసించారు.

**సర్పంచ్ సేవలకు గ్రామస్తుల అభినందనలు**

విద్యార్థుల అవసరాలను గుర్తించి సొంత నిధులతో సైకిళ్లు పంపిణీ చేయడం తమ పిల్లల చదువుకు ఎంతో ఉపయోగపడుతుందని తల్లి దండ్రులు హర్షం వ్యక్తం చేశారు. ప్రజాప్రతినిధిగా బాధ్యతలు నిర్వహిం చడంతోపాటు, విద్యార్థులు మరియు పేద కుటుంబాల సంక్షేమం కోసం కృషి చేస్తున్న పడమటి అనంత్ రెడ్డిని గ్రామస్తులు అభినందించారు. ఆయన భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి ప్రజలకు మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా అనంత్ రెడ్డిని శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మహేశ్వరి సతీష్, ఉపసర్పంచ్ పుణ్యమ్మ రాములు, వార్డు సభ్యులు పట్నం సురేష్, నవీన్, రవి, సుజాత, మాజీ సర్పంచ్ రత్నయ్య, గ్రామస్తులు, యువకులు పాల్గొన్నారు.

# హెచ్ఎంటీ కాలనీలో ఉర్సు వేడుకలకు ఏర్పాట్లు!

**- హజ్రత్ జిందా షా మదార్ దర్గా ఉర్సు పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే కేపీ వివేకానంద్**

**- ఈ నెల 29, 30 తేదీల్లో ఉర్సు-ఏ-షరీఫ్ వేడుకలు**

కుత్బుల్లాపూర్, అక్టోబర్ 26 విజన్ ఆంధ్రా: చింతల్ డివిజన్ పరిధిలోని హెచ్ఎంటీ కాలనీలో కొలువైన హజ్రత్ జిందా షా మదార్ దర్గా ఉర్సు-ఏ-షరీఫ్ వేడుకలకు సంబంధించిన గోడపత్రికను బీఆర్ఎస్ శాసనసభా పక్ష విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ఆవిష్కరించారు. కుత్బుల్లాపూర్‌లోని తన నివాస కార్యాలయం వద్ద సోమవారం ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ నెల 29, 30 తేదీల్లో దర్గాలో ఉర్సు-ఏ-షరీఫ్ వేడుకలు నిర్వహించనున్న నేపథ్యంలో కార్యక్రమ వివరాలను తెలియజేసే గోడపత్రికను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉర్సు వేడుకలు విజయవంతంగా నిర్వహించేందుకు దర్గా కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో దర్గా కమిటీ అధ్యక్షుడు ఎం.డి. అబ్దుల్ ఖాదర్, ఎం.డి. రియాజ్, ఎస్.కె. బాబుమియా, ఎస్.కె. అలీ, షేక్ చాంద్, ఎస్.కె. తాజ్, బీఆర్ఎస్ నాయకులు డాక్టర్ హుస్సేన్, ఫిరోజ్, మన్సూర్ అలీ, ఎం.డి. యూసుఫ్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# మహేంద్ర (మెదరి) యువజన సంఘం ఎన్నిక

జన్నారం, అక్టోబర్ 26 (విజన్ ఆంధ్ర) : ,మహేంద్ర (మెదరి) యువజన కార్యవర్గాన్ని కుల పెద్దల సమక్షంలో ఎన్నుకున్నారు. జన్నారం మండల కేం ద్రంలోని మహేంద్ర సంఘ భవనంలో ఆదివారం రోజున మహేంద్ర యువజన మండల కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఒడిపెల్లి రాజేష్, ప్ర ధాన కార్యదర్శిగా షెనిగారపు వెంకటేష్, కోశాధికా రిగా చింత రమణ, ప్రచార కార్యదర్శిగా వెంకటేష్ లుగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మా ట్లాడుతూ రాబోయే రోజుల్లో మహేంద్ర సంఘాన్ని మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఈ కార్య క్రమంలో మహేంద్ర సంఘం మండల అధ్యక్షులు ఎమ్మార్ నర్సింగరావు, జిల్లా ఉపాధ్యక్షులు చిలువే రి నర్సయ్య, ఉద్యోగుల సంఘం అధ్యక్షులు సూరి నేని కొండయ్య,





కళాకారుల సంఘం జిల్లా అధ్య క్షుడు సంద గోపాల్, మాజీ గౌరవ అధ్యక్షులు పర్ల శంకర్, మాజీ అధ్యక్షులు సంద కృష్ణ, మాజీ ప్రధాన కార్యదర్శి చిలువేరి సుధీర్ కుమార్, మదిరె సతీష్, కనికరపు రాకేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# నీటి సంరక్షణే భవిష్యత్ తరాలకు శ్రీరామరక్ష!

- లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సనత్ నగర్ ఆధ్వర్యంలో అవగాహన పత్రం విడుదల
- నీటిని వృథా చేయకుండా పొదుపుగా వినియోగించాలి: లయన్ అన్నెం కోటిరెడ్డి
- నీటి సంరక్షణపై ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు మరిన్ని సేవా కార్యక్రమాలు
- ప్రభుత్వ నిర్ణయానికి స్వాగతం.. ప్రతి ఒక్కరూ నీటి పొదుపులో భాగస్వాములు కావాలి

కుత్బుల్లాపూర్, అక్టోబర్ 26 (విజన్ ఆంధ్ర): నీటి సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, భవిష్యత్ తరాలకు నీటి కొరత లేకుండా చూడాలంటే ప్రస్తుత తరమే నీటి పొదుపుపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని లయన్ అన్నెం కోటిరెడ్డి అన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సనత్ నగర్ ఆధ్వర్యంలో నీటి సంరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించే లక్ష్యంతో రూపొందించిన అవగాహన పత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా లయన్ అన్నెం కోటిరెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నీటి పొదుపుపై తీసుకున్న నిర్ణయం హర్షణీయమని పేర్కొన్నారు. నీటిని వృథా చేయకుండా అవసరమైన మేరకే వినియోగించుకోవాలనే సందేశాన్ని తమ క్లబ్ ఎప్పటి నుంచో ప్రజల్లోకి తీసుకెళ్తోందని తెలిపారు. నీటి సంరక్షణపై అవగాహన పెంపొందించడం ద్వారా ప్రతి ఒక్కరిలో బాధ్యతాయుతమైన ఆలోచనను కల్పించవచ్చని అభిప్రాయపడ్డారు. నీరు ప్రకృతి ప్రసాదించిన అమూల్యమైన వనరు అని, దానిని నిర్లక్ష్యంగా వృథా చేస్తే భవిష్యత్తులో తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. ఇంటి అవసరాల నుంచి సామాజిక కార్యక్రమాల వరకు ప్రతి సందర్భంలోనూ నీటిని పొదుపుగా వినియోగించాలని సూచించారు. నీటి సంరక్షణపై ప్రజలకు మరింత అవగాహన



కల్పించేందుకు రానున్న రోజుల్లో తమ క్లబ్ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని వెల్లడించారు. ప్రజలు కూడా నీటి విలువను గుర్తించి, నీటి వృథాను అరికట్టడంలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రతి నీటి బొట్టును కాపాడటం ద్వారా భవిష్యత్ తరాలకు సురక్షితమైన నీటి వనరులను అందించవచ్చని తెలిపారు. “నీటిని వృథా చేయవద్దు.. పొదుపు చేద్దాం.. ప్రతి నీటి బొట్టును కాపాడుదాం” అనే సందేశంతో నీటి సంరక్షణ ఉద్యమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# జడ్పీ బాలికల పాఠశాలలో పోక్సో చట్టంపై అవగాహన

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర అక్టోబర్ 26 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని జడ్పీ బాలుర,బాలికల ఉన్నత పాఠశాలల్లో మండల న్యాయ విజ్ఞాన సదస్సు, మండల న్యాయ సేవాధికారి సంస్థ జూనియర్ సివిల్ కోర్టు ఆధ్వర్యంలో విద్యార్థులకు ఫోక్సో చట్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బాలుర పాఠశాలలో జూనియర్ సివిల్ కోర్టు జడ్జి రేవతి,బాలికల పాఠశాలలో అడిషనల్ జూనియర్ సివిల్ కోర్టు జడ్జి ఈ.ప్రమిద ముఖ్యఅతిథిలుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సివిల్ కోర్టు జడ్జిలు రేవతి,ఈ.ప్రమిద వేర్వేరుగా మాట్లాడుతూ,మాదక ద్రవ్యాలను సేవించడం, కలిగి ఉండటం లేదా వాటికి సంబంధించిన చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడటం తీవ్రమైన శిక్షార్హమైన నేరమని,పోక్సో చట్టం ప్రకారం కొన్ని నేరాలు నాన్-బెయిలబుల్ (బెయిల్ పొందడం కఠినమైన) నేరాలుగా ఉండటంతో పాటు, నేర తీవ్రతను బట్టి కఠినమైన శిక్షలు విధించబడతాయని తెలిపారు. అలాగే, మన వద్ద లేదా మన పరిసర ప్రాంతాల్లో ఎక్కడైనా మాదక ద్రవ్యాలు కనిపించినా, వాటి విషయంలో అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని, తెలియకుండానే వాటిని కలిగి




ఉండటం లేదా వాటికి సంబంధించిన కార్యకలాపాల్లో భాగస్వాములు కావడం చట్టపరమైన సమస్యలకు దారితీయవచ్చని, ప్రతి ఒక్కరూ పోక్సో చట్టంపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, తమ భవిష్యత్తు మరియు కెరీర్‌ను కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బాలుర బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే. వాసుదేవ రెడ్డి,మహేందర్ ఉపాధ్యాయులు,మాజీ ఏజీపి కన్నోజు రామకృష్ణ న్యాయవాదులు భాస్కర్ విద్యార్థులు పాల్గొన్నారు.

# కుమురం భీం పోరాట స్ఫూర్తితో బహుజనుల రాజ్యం కోసం పోరాడుదాం

**- తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక అధ్యక్షులు గజ్జెల్లి వెంకటయ్య**

మంచిర్యాల( ప్రతినిధి) అక్టోబర్ 26 విజన్ ఆంధ్ర సోమవారం మంచిర్యాల జిల్లా కేంద్రం లో తెలంగాణ ఉద్యమకారుల ఐక్య వేదిక మరియు సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నిజాం నిరంకుశ పాలనకు తెల్ల దొరలకు వ్యతిరేకంగా పోరాడిన యోధుడు ఆదివాసి బిడ్డ ఆదివాసి హక్కుల కోసం పోరాడిన వీరుడు జెల్ జంగల్ జమీల్ కోసం గెరిల్లా యుద్ధం చేసి అశువులు బాసిన యోధుడు కుమురం భీమ్ 86వ వర్ధంతిని ఘనంగా నిర్వహించినారు.

భీమ్ చిత్రపటానికి పలువురు ఉద్యమకారులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించినారు.

ఈ సందర్భంగా అధ్యక్షులు గజెల్లి వెంకటయ్య మాట్లాడుతూ కుమురం భీమ్ ఏ ఆశయం సాధన కోసం పోరాటం చేసినాడో,భీమ్ కలలు కన్న ఆశయాలు 86 సంవత్సరాలు గడుస్తున్న నేటికి నెరవేరలేదని అందుకే కొమరం భీమ్ పోరాట స్ఫూర్తితో ఆదివాసీల బహుజనుల



బీసీల రాజ్యాధికార సాధన కోసం సామాజిక న్యాయం కొరకు మరో పోరాటానికి సిద్ధం కావాలని అన్ని వర్గాల ప్రజలకు ఈ సందర్భంగా గజెల్లి వెంకటయ్య పిలుపునిచ్చినారు. అదేవిధంగా రాజకీయ నాయకుల ముసుగులో ఉన్న దొరలు భూస్వాముల కబంధ హస్తాల్లోని వేలాది ఎకరాల భూములు, ఫామ్ హౌస్ లు ఉన్నాయని దేశంలోని 30% మందికి అర ఎకరం కూడా భూమి లేదని దేశంలోని సంపద అంతా కూడా కొందరు ఏళ్ల మీద లెక్కపెట్టే పెట్టుబడిదారుల వద్దనే కేంద్రీకృతమైనదని, దేశంలోని నిరుపేదలు ఇంకా నిరుపేదలు గానే, ధనికులు ఇంకా ధనవంతులుగానే ఎదుగుతున్నారని ఆవేదన వెలిబుచ్చినారు. అదేవిధంగా ఆదివాసీలకు సంబంధించిన 1/70 చట్టం అదేవిధంగా 5వ ,9వ షెడ్యూలు కూడా సరైన విధంగా పాలకులు అమలు పరచడం లేదని అందుకే ఆదివాసీలు నిరాశ నిస్పృహాల మధ్య జీవితాలను వెల్లదీస్తున్నారని, ఆదివాసీల హక్కులను హరించే విధంగా ప్రభుత్వాలు వ్యవహరించకూడదని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ సందర్భంగా కుమురం భీమ్ అమర్ హై భీమ్ ఆశయ సాధన కోసం పోరాడుదాం అని పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక,సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం,నాయకులు మనోహర్ రావు, భాస్కర రావు,సా. రాజేశం, కృష్ణ,సత్తన్న,రెడ్డి అన్న, శ్యామ్,సత్యనారాయణ, మాధవ రెడ్డి,శంకరన్న తదితరులు పాల్గొన్నారు.



# మద్దులపల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు అల్పాహారం పంపిణీ

మహదేవపూర్ అక్టోబర్ 26 (విజన్ ఆంధ్ర) : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం మద్దులపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకంలో భాగంగా అల్పాహార కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ సరిత ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు అల్పాహారం అందజేశారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ లచ్చిరెడ్డి, ఉపాధ్యాయులు సదయ్య, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# స్మశాన వాటికలో కోట్ల రూపాయలు ఖర్చు..

**- అభివృద్ధి శూన్యం**

**-- బీజేపీ యువమోర్చా రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు కుమార్ యాదవ్**



కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) అక్టోబర్ 27:ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండలోని హిందూ స్మశాన వాటిక సమస్యలను వెంటనే పరిష్కరించి, ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని బీజేపీ యువమోర్చా రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు కుమార్ యాదవ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం డివిజన్ బీజేపీ అధ్యక్షుడు చిన్నగాలోల్ల రాజు ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు సర్కిల్-51 డిప్యూటీ కమిషనర్ చాముండేశ్వరిని కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా కుమార్ యాదవ్ మాట్లాడుతూ.. ఏళ్ల తరబడి స్మశాన వాటిక సమస్య కొనసాగుతున్నా అధికారులు పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. అభివృద్ధి పేరుతో కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నప్పటికీ, స్థానికంగా ఉన్న స్మశాన వాటిక అభివృద్ధికి నోచుకోకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎల్లమ్మబండ ప్రాంతంలో ఎవరైనా మరణిస్తే అంత్యక్రియల కోసం కిలోమీటర్ల దూరం వెళ్లాల్సిన దుస్థితి నెలకొందన్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి స్మశాన వాటికకు పూర్తి స్థాయిలో మరమ్మతులు చేపట్టి, ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. అలాగే డివిజన్‌లోని రోడ్ల సమస్యలను కూడా పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమస్యలను పరిష్కరించకపోతే బీజేపీ ఆధ్వర్యంలో ఆందోళనలు, నిరసన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు నరేందర్ రెడ్డి, కమలాకర్ రెడ్డి, మహిళా మోర్చా జిల్లా నాయకురాలు జ్యోతి, డివిజన్ నాయకులు రమేష్, కమల్, ప్రవీణ్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# కొమురం భీమ్ ఆశయాలు చిరస్మరణీయం

**- మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సయ్యద్ ఫసిఉల్లా**



జన్నారం, అక్టోబర్ 26 (విజన్ ఆంధ్ర) : కొమురం భీమ్ ఆశయాలు చిరస్మరణీయం అని జన్నారం మండల కేంద్రంలోని మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సయ్యద్ ఫసిఉల్లా అన్నారు. సోమవారం రోజున కొమురం భీమ్ వర్ధంతిని పురస్కరించుకుని మండలంలోని ఇంధనపల్లి చౌరస్తాలో వున్న కొమురం భీమ్ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి నివా ళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జల్, జంగల్, జమీన్ నినాదంతో ఆదివాసుల హ క్కుల కోసం పోరాడిన విప్లవ యోధుడు కొమరం భీమ్ అని ఆయన ఆశయాలు చిరస్మరణనియం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ సోనే రావు, ఇందనపల్లి, కలమడుగు మాజీ గ్రామ అధ్య క్షులు చుంచు నరసయ్య,బండ శ్రీకాంత్, రాము తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలి

**-కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**- సమయపాలన పాటించాలని అధికారులకు ఆదేశం**



నిజామాబాద్, అక్టోబర్ 26 :(విజన్ ఆంధ్ర) ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రతి సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ప్రధాన సమావేశ మందిరంలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ, ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 121 ఫిర్యాదులు అందాయి. అదనపు కలెక్టర్లు రాజాగౌడ్, భుజంగరావు, డీఆర్ఓ గీత, జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, డీఆర్డీఓ సాయన్న, మున్సిపల్ అదనపు కమిషనర్ చంద్రశేఖర్లతో కలిసి కలెక్టర్ ఇలా త్రిపాఠి ప్రజావాణి ఫిర్యాదులు స్వీకరించారు. ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం చేయవద్దని, పెండింగ్ అర్జీలను వెంటదివెంట పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఇదిలాఉండగా, ప్రజావాణి కార్యక్రమానికి పలువురు అధికారులు గైర్హాజరు కావడం, కొంతమంది ఆలస్యంగా హాజరు కావడాన్ని గమనించిన కలెక్టర్, ప్రతి ఒక్కరు విధిగా సమయ పాలన పాటించాలని ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమం ప్రారంభం అయ్యే నిర్ణీత సమయం ఉదయం 10.30 గంటల వరకు అధికారులు అందరూ హాజరు అయి ఉండాలన్నారు. ముందస్తు అనుమతి లేకుండా కార్యస్థానం విడిచి వెళ్లవద్దని ఆదేశించారు. ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో నెలకొని ఉన్న పరిస్థితుల గురించి క్షేత్రస్థాయిలో ప్రజలకు విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని అన్నారు. మండల ప్రత్యేక అధికారులు అవగాహన సదస్సులలో పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఓటు హక్కు పరిరక్షణే లక్ష్యం..

**-'ఓట్ బచావో--దేశ్ బచావో'ను ప్రజల్లోకి తీసుకెళ్లాలి!**

**- ప్రజాస్వామ్య విలువల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి**

**- జిల్లా వ్యాప్తంగా ప్రచారాన్ని విస్తృతం చేయాలి: కాంగ్రెస్ నాయకులు**

**-పార్టీ శ్రేణులంతా సమన్వయంతో ముందుకు సాగాలి**



కుత్బుల్లాపూర్, అక్టోబర్ 26 (విజన్ ఆంధ్ర): ప్రజాస్వామ్య పరిరక్షణ, ఓటు హక్కు సంరక్షణే లక్ష్యంగా అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ) ఆదేశాల మేరకు చేపట్టిన 'ఓట్ బచావో--దేశ్ బచావో' ప్రచార కార్యక్రమాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ అధ్యక్షతన జిల్లా స్థాయి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి తమిళనాడు రాష్ట్రం నుంచి వచ్చిన ఏఐసీసీ పరిశీలకుడు మోహన్ కుమార మంగళం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్ రెడ్డి, మాజీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సభూపతి రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కుపై ప్రజలకు అవగాహన కల్పించాలి

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి ఓటు హక్కు అత్యంత కీలకమని పేర్కొన్నారు. ఓటు హక్కు ప్రాధాన్యతను ప్రజలకు వివరించడంతోపాటు, ప్రజాస్వామ్య విలువలను కాపాడాల్సిన ఆవశ్యకతపై విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. ఏఐసీసీ పిలుపు మేరకు చేపట్టిన 'ఓట్ బచావో--దేశ్ బచావో' ప్రచారాన్ని క్షేత్రస్థాయికి తీసుకెళ్లి ప్రజలను చైతన్యపరచాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

అన్ని నియోజకవర్గాల్లో ప్రచారాన్ని విస్తరించాలి

మేడ్చల్--మల్కాజిగిరి జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో ఈ ప్రచార కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించేందుకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు చురుగ్గా భాగస్వాములు కావాలని నాయకులు కోరారు. ప్రజలకు చేరువయ్యేలా కార్యక్రమాలను రూపొందించి, పార్టీ శ్రేణుల మధ్య సమన్వయంతో ప్రచారాన్ని ముందుకు తీసుకెళ్లాలని సూచించారు.

ప్రజాస్వామ్య పరిరక్షణలో ప్రతి పౌరుడి పాత్ర కీలకం

ప్రజాస్వామ్య వ్యవస్థను పరిరక్షించడం ప్రతి పౌరుడి బాధ్యత అని నాయకులు పేర్కొన్నారు. ఓటు హక్కును గౌరవించడం, దాని ప్రాధాన్యతపై ప్రజల్లో చైతన్యం పెంపొందించడం ద్వారా ప్రజాస్వామ్య స్ఫూర్తిని మరింత బలోపేతం చేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీ కమిటీ సభ్యులు, డివిజన్ అధ్యక్షులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన గృహప్రవేశానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య

బెల్లంపల్లి అక్టోబర్ 26 విజన్ ఆంధ్ర: బెల్లంపల్లి మండలం పెర్కపల్లి గ్రామానికి చెందిన మాజీ బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు, సీనియర్ నాయకుడు భుక్య రాజు దంపతుల నూతన గృహప్రవేశ కార్యక్రమానికి బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా దంపతులకు శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ తొంగల సత్యనారాయణ, మాజీ ఎంపీపీ సుభాష్ రావు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నునేటి సత్యనారాయణ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గణేష్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మోటపలుకుల రాజశేఖర్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఈ. సుందర్ రావు, రామగౌని అశోక్ గౌడ్‌తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ఇందూరు నుంచి శబరిమలకు పాదయాత్ర దైవనిర్ణయం

### -ప్రారంభించిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్...

నిజామాబాద్ అక్టోబర్26:( విజన్ ఆంధ్ర) శబరిమలకు పాదయాత్రగా వెళ్లడం అనేది దైవ నిర్ణయం అని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ తెలిపారు. ఇందూరు శ్రీధర్మశాస్త్ర పాదయాత్రను సోమవారం నగరంలోని అయ్యప్ప ఆలయంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మహా పాదయాత్రలో పాల్గొంటున్న స్వాములందరికి ఎటువంటి ఆటంకాలు కలుగకుండా విజయవంతంగా పూర్తి చేయాలని ఆకాంక్షిస్తున్నానన్నారు. మొత్తం 40 మంది స్వాములు సుమారు 45 రోజులపాటు పాదయాత్రగా శబరిమల చేరుకుంటారని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు అన్ని జాగ్రత్తలు తీసుకుంటూ ముందుకు సాగాలన్నారు. అయ్యప్ప మాల ఎంతో పవిత్రమైందని, మాలాధారణతో పాదయాత్రగా వెళ్లడమనేది మరింత కఠినమైందన్నారు. కార్యక్రమంలో రూరల్ మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, గుండయ్య గురుస్వామి, ఆగమయ్య గురుస్వామి, పాదయాత్ర స్వాములు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ లో ఘనంగా మహర్షి వాల్మీకి జయంతి

నిజామాబాద్, అక్టోబర్ 26 :( విజన్ ఆంధ్ర ) ఆదికవి మహర్షి వాల్మీకి జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం(కలెక్టరేట్) లో అధికారికంగా నిర్వహించిన వాల్మీకి జయంతి వేడుకలకు కలెక్టర్ ఇలా త్రిపాఠి ముఖ్య అతిథిగా విచ్చేశారు. మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం, జ్యోతి ప్రజ్వలన చేసి జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, మహర్షి వాల్మీకి రచించిన రామాయణం భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచిందన్నారు. సమాజంలో సత్ప్రవర్తన, సమానత్వం, సోదరభావం పెంపొందించేందుకు వాల్మీకి బోధనలు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. మహర్షి వాల్మీకి చూపిన మార్గంలో నడుస్తూ సమాజ అభ్యున్నతికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో



అదనపు కలెక్టర్ భుజంగరావు, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి సాయికుమార్, వాల్మీకి సంఘం జిల్లా అధ్యక్షుడు నరేష్, బీసీ సంఘాల నాయకులు బుస్స ఆంజనేయులు, రాజేశ్వర్, బస్వాపూర్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## అడవుల సంరక్షణపై కళాజాత బృందంచే అవగాహన సదస్సు

జన్నారం, అక్టోబర్ 26 (విజన్ ఆంధ్ర) : అడవుల ను సంరక్షించాలని అటవీశాఖ అధికారుల ఆధ్వ ర్యంలో కళాజాత బృందంచే అవగాహన సదస్సు లు నిర్వహించారు. కవ్వాల్ పులుల అభయార ణ్యం పరిధికి చెందిన జన్నారం డివిజన్ లోని తపా లపూర్, మహమ్మదబాద్ గ్రామాలలో సోమవారం రోజున అటవీశాఖ అధికారులు కళాజాత బృందం చే ఆటపాటల ద్వారా అవగాహన సదస్సులు ని ర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవ మనుగడకు అడవులు కీలకమని అడవు లను మనం రక్షిస్తే అవి మనల్ని రక్షిస్తాయని అడ వులు, వన్యప్రాణుల సంరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని సూచించారు. పచ్చని అడవుల మూలంగా కలిగే ప్రయోజనాలు ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ సెక్షన్ అధి కారులు భగవంతరావు, అథాహుల్ల,




బిట్ అధికా రులు అనిత, కృష్ణ మూర్తి బేస్ క్యాంపు సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలి

### - ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి

### -జీవక స్టీల్ ఫ్యాక్టరీ వద్ద స్థానికుల ఆందోళన..

### - కాలుష్య నివారణ చర్యలు చేపడతామని యాజమాన్యం హామీ



చెగుంట అక్టోబర్ 27 విజన్ ఆంధ్ర) : చేగుంట మండల కేంద్రం : పరిశ్రమల నిర్వహణలో ప్రజల ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి సూచించారు. చేగుంట మండలంలోని జీవక స్టీల్ ఫ్యాక్టరీ పరిసర ప్రాంతాల్లో కాలుష్య సమస్యలు తలెత్తుతున్నాయని స్థానికులు వ్యక్తం చేసిన ఆందోళనకు ఆయన స్పందించారు. ప్రజల సమస్యలను సంబంధిత అధికారులు, పరిశ్రమల యాజమాన్యాలు పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

జీవక స్టీల్ ఫ్యాక్టరీ వల్ల గాలి, నీరు, భూమి కాలుష్యానికి గురవుతున్నాయని ఆరోపిస్తూ అనంత సాగర్, ఉల్లి తిమ్మాయిపల్లి, కొండాపూర్, గొల్లపల్లి, చేగుంట, బోనాల, పులి మామిడి, పొలంపల్లి, చిన్న శివనూర్, కర్నాల్ పల్లి, మక్కరాజ్ పేట, కరీంనగర్ తదితర గ్రామాల రైతులు, స్థానిక ప్రజలు ఫ్యాక్టరీ ఎదుట వంటావార్పు, రాస్తారోకో తదితర నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. గత రెండు రోజులుగా ఆందోళన కొనసాగుతున్న నేపథ్యంలో ఎమ్మెల్యే అక్కడికి చేరుకుని స్థానికులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..

తాము పరిశ్రమలకు వ్యతిరేకం కాదని, ప్రాంత అభివృద్ధికి దోహదపడే మరిన్ని పరిశ్రమల ఏర్పాటును స్వాగతిస్తామని తెలిపారు. అయితే పరిశ్రమల నిర్వహణ వల్ల ప్రజల ఆరోగ్యం, పర్యావరణంపై ప్రతికూల ప్రభావం పడకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. జీవక స్టీల్ ఫ్యాక్టరీ పరిసర ప్రాంతాల్లో గాలి, నీటి నాణ్యతపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని, ఫ్యాక్టరీ నుంచి తరలించే మట్టి కారణంగా కూడా పర్యావరణ సమస్యలు తలెత్తుతున్నాయని వారు పేర్కొంటున్నారని తెలిపారు. దుమ్ము, ధూళి కారణంగా రహదారి ప్రయాణంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని, ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన చెందుతున్నారని వివరించారు. నీటి నాణ్యతలో మార్పుల వల్ల వ్యవసాయంపై ప్రభావం పడుతోందని రైతులు చెబుతున్నారని పేర్కొన్నారు. ఈ అంశాలపై సంబంధిత అధికారులు సమగ్రంగా పరిశీలించి, వాస్తవ పరిస్థితులను నిర్ధారించి, నిబంధనల ప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు..

ఫ్యాక్టరీలో పనిచేస్తున్న కార్మికులకు అవసరమైన భద్రతా సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చూడాలని ఎమ్మెల్యే సూచించారు. కార్మికులకు భద్రతా పాదరక్షలు, హెల్మెట్లు, రక్షణ దుస్తులు, తాగునీరు, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలతో పాటు బీమా కల్పించాలని కోరారు. స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు పరిసర గ్రామాల్లో సీఎస్ఆర్ నిధుల ద్వారా అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేయాలని యాజమాన్యానికి సూచించారు..

ఈ నేపథ్యంలో ఫ్యాక్టరీ యజమాని మోహన్ అగర్వాల్ ప్రజల సమక్షంలో ఎమ్మెల్యేతో చర్చించారు. కాలుష్య నివారణకు అవసరమైన చర్యలు చేపడతామని, స్థానిక కార్మికులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని, పరిసర గ్రామాల్లో సీఎస్ఆర్ నిధుల ద్వారా సౌకర్యాల కల్పనకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. దీంతో ఆందోళనకారులు తాత్కాలికంగా నిరసన విరమించారు.

యాజమాన్యం ఇచ్చిన హామీలను నిర్ణీత గడువులోగా అమలు చేయాలని ఎమ్మెల్యే సూచించారు. హామీల అమలులో పురోగతి లేకపోతే తిరిగి ఆందోళన చేపడతామని స్థానికులు తెలిపారు. చేగుంట మండలంలోని అన్ని పరిశ్రమలు కాలుష్య నియంత్రణ నిబంధనలను పాటిస్తూ ప్రజల ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని ఎమ్మెల్యే కోరారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పరిశ్రమల నిర్వహణ కొనసాగాలని, సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులు, యాజమాన్యాలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

తమ సమస్యలను ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో పరిష్కారంపై ఆశాభావం ఏర్పడిందని ఆందోళనలో పాల్గొన్న రైతులు, స్థానిక ప్రజలు తెలిపారు. తమ సమస్యలపై స్పందించి చర్చల్లో పాల్గొన్నందుకు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఎల్‌నినో ప్రభావంతో నీటి ఎద్దడి పొంచి ఉంది!

**- ప్రతి నీటి చుక్కను ఒడిసిపట్టుకోవాలి..**

**- భూగర్భ జలాల పరిరక్షణకు ప్రజలంతా నడుం బిగించాలి**

**- నెల్లుట్ల గ్రామ సర్పంచ్ నర్సింగ రామకృష్ణ పిలుపు**

లింగాల గణపురం అక్టోబర్ 26 (విజన్ ఆంధ్ర) జనగామ జిల్లా లింగాల గణపురం మండలంలోని నెల్లుట్ల ప్రపంచవ్యాప్తంగా చోటుచేసుకుంటున్న వాతావరణ మార్పులు, ఎల్‌నినో ప్రభావంతో రానున్న రోజుల్లో తాగునీరు, సాగునీటి ఎద్దడి తలెత్తే ప్రమాదం ఉందని నెల్లుట్ల గ్రామ సర్పంచ్ నర్సింగ రామకృష్ణ ఆందోళన వ్యక్తం చేశారు. రాబోయే వేసవిని దృష్టిలో ఉంచుకుని ప్రజలందరూ ఇప్పటి నుంచే నీటిని పొదుపుగా వినియోగించాలని పిలుపునిచ్చారు.

వర్షపాతం తగ్గడం, భూగర్భ జలమట్టాలు రోజురోజుకూ పడిపోవడం ఆందోళనకరమని పేర్కొన్నారు. చెరువులు, బావులు, బోర్లలో నీటి మట్టాలు తగ్గుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ నీటి సంరక్షణకు బాధ్యతగా కృషి చేయాలని సూచించారు. రానున్న కాలంలో వరి సాగుకు నీటి లభ్యతను బట్టి నిర్ణయం తీసుకోవడంతో పాటు, ప్రత్యామ్నాయంగా ఆరుతడి పంటల సాగుపై రైతులు దృష్టి సారించాలని కోరారు.

భూగర్భ జలాలను పెంపొందించేందుకు ప్రతి ఇంటి ప్రాంగణంలో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని, వర్షపు నీటిని వృథా చేయకుండా భూమిలోకి ఇంకేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. "నేడు మనం ఆదా చేసే ప్రతి నీటి చుక్క భావితరాలకు జీవనాధారం. నీటి సంరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై, గ్రామ పంచాయతీ చేపట్టే ముందస్తు చర్యలకు సహకరించాలి" అని సర్పంచ్ నర్సింగ రామకృష్ణ విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ దామెర కావ్య ప్రభాకర్, ఏఈఓ వినయ్ కుమార్, వార్డు సభ్యులు వెల్పుల శోభారాణి, బొజ్జం సునీత ప్రభాకర్, నల్ల అజయ్, బత్తిని వేణు, గొరిగే సాయిలు, ఏఎన్ఎం అంజమ్మ, ఆశా కార్యకర్తలు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు నర్సింగ రమేష్, మాజీ ఉపసర్పంచ్ పెరబోయిన కుమార్, గ్రామ రైతులు కొయ్యడ రాంచేట్టయ్య, శ్రీనివాస్, కుర్రేముల రమేష్, లక్ష్మీనారాయణ, వంగ చంద్రం, గొరిగే సిద్ధార్థ, మల్లయ్య, పెరబోయిన మధు తదితరులు పాల్గొన్నారు.





### మిడతపల్లి నర్సయ్య కుటుంబానికి
## సర్పంచ్ నర్సింగ రామకృష్ణ పరామర్శ..

**- ఆర్థిక సహాయం అందజేత**

**- మృతుడి చిత్రపటానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు అండగా నిలిచిన గ్రామ సర్పంచ్**

లింగాల గణపురం అక్టోబర్ 26 (విజన్ ఆంధ్ర) జనగామ జిల్లా లింగాల గణపురం మండలం లోని నెల్లుట్ల గ్రామానికి చెందిన మిడతపల్లి నర్సయ్య మరణవార్త తెలుసుకున్న గ్రామ సర్పంచ్ నర్సింగ రామకృష్ణ వారి నివాసానికి వెళ్లి నర్సయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ఆర్థిక సహాయం అందజేసి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి అండగా నిలిచి, కష్టకాలంలో ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ దామెర కావ్య ప్రభాకర్, గ్రామశాఖ అధ్యక్షుడు మాచర్ల మహేందర్, జిల్లా కమిటీ సభ్యుడు దామెర నాగరాజు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు నర్సింగ రమేష్, మాజీ సర్పంచ్ నల్ల అబ్బసాయిలు, వార్డు సభ్యుడు నల్ల అజయ్, బొజ్జం సునీత ప్రభాకర్, నాయకులు కుర్రేముల రమేష్, కొండ్ర యోనా, నల్ల బాబు, మిడితపల్లి రామచంద్రం, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వమే నిజమైన సేవ...

**- వృద్ధుల ముఖాల్లో చిరునవ్వే మా లక్ష్యం! బాలవికాస ఆధ్వర్యంలో దాతల సహకారంతో వృద్ధులకు నిత్యావసర సరుకుల పంపిణీ**

మహబూబాబాద్ బ్యూరో అక్టోబర్ 26(విజన్ ఆంధ్ర ) : తొర్రూరులో బాలవికాస ఆధ్వర్యంలో దాతల సహకారంతో వృద్ధులకు నిత్యావసర సరుకుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తొర్రూరు మున్సిపల్ వైస్ చైర్మన్ సోమ రజినీరాజశేఖర్ గారు పాల్గొని, వృద్ధులకు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వృద్ధులతో ఆప్యాయంగా మాట్లాడి, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా సోమ రజినీరాజశేఖర్ గారు మాట్లాడుతూ, సమాజానికి ఎన్నో ఏళ్ల పాటు సేవలందించిన వృద్ధులకు అండగా నిలవడం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు. వృద్ధాప్యంలో వారికి అవసరమైన సహాయాన్ని అందించడంతో పాటు, ప్రేమాభిమానాలు పంచుతూ, వారిలో భరోసా నింపడం నిజమైన మానవత్వానికి నిదర్శనమని అన్నారు.

సేవ అంటే కేవలం నిత్యావసర సరుకులు అందించడం మాత్రమే కాదని, ఆప్యాయతను పంచడం, ఆత్మీయతను చూపడం, సమాజం తమకు అండగా ఉందనే నమ్మకాన్ని కల్పించడం కూడా అంతే ముఖ్యమని తెలిపారు. వృద్ధుల ముఖాల్లో చిరునవ్వులు చూడటం, వారి జీవితాల్లో ఆనందాన్ని నింపడం ఎంతో సంతృప్తినిస్తుందని పేర్కొన్నారు.

ప్రజాసేవే లక్ష్యంగా, ప్రతి ఒక్కరికీ అండగా నిలవాలనే సంకల్పంతో ఇలాంటి సేవా కార్యక్రమాలకు ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇవ్వాలని వైస్ చైర్మన్ ఆకాంక్షించారు. సమాజంలోని నిరుపేదలు, వృద్ధుల సంక్షేమం కోసం దాతలు ముందుకు రావడం అభినందనీయమని, ఈ కార్యక్రమానికి సహకరించిన దాతలందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

మన చేతులు అందించే చిన్న సహాయం... మరొకరి జీవితంలో గొప్ప ఆనందాన్ని నింపగలదు. సేవా దృక్పథంతో ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించినప్పుడే సమాజంలో మానవత్వం మరింత బలపడుతుందని ఈ కార్యక్రమం చాటిచెప్పింది.

సేవే మన ధర్మం... మానవత్వమే మన బలం... ప్రజల సంక్షేమమే మన లక్ష్యం!

సోమ రజినీరాజశేఖర్

వైస్ చైర్మన్, తొర్రూరు మున్సిపాలిటీ



## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రక్రియకు కాంగ్రెస్ నేతల విస్తృత ప్రచారం

**- అర్హులైన పట్టభద్రులందరూ ఓటరుగా నమోదు చేసుకోవాలి**

**- సర్పంచ్ నర్సింగ రామకృష్ణ**

లింగాల గణపురం అక్టోబర్ 26 (విజన్ ఆంధ్ర) జనగామ జిల్లా లింగాల గణపురం మండలంలో వరంగల్--ఖమ్మం--నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఓటరు నమోదు ప్రక్రియను వేగవంతం చేసేందుకు నెల్లుట్ల గ్రామంలో నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు, స్థానిక సర్పంచ్ నర్సింగ రామకృష్ణ, గ్రామశాఖ అధ్యక్షుడు మాచర్ల మహేందర్ గౌడ్, లింగాల గణపురం మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ కో-ఆర్డినేటర్ నర్సింగ రమేష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.

ఈ సందర్భంగా అర్హులైన పట్టభద్రులందరూ ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకుని తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని నాయకులు సూచించారు. పట్టభద్రుల ఓటరు నమోదు ప్రాధాన్యతను ప్రజలకు వివరిస్తూ, అర్హులైన ప్రతి ఒక్కరూ నమోదు ప్రక్రియను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సాదం విజయ మనోహర్, జిల్లా కమిటీ సభ్యుడు దామెర నాగరాజు, వార్డు సభ్యుడు బత్తిని వేణు గౌడ్, మండల కార్యదర్శి కొయ్యడ రామలింగం గౌడ్, నాయకులు జెగ్గం ఆనంద్, ఎడ్ల జాన్, దామెర రాజు, నర్సింగ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# కొమరం భీం ఆశయ సాధనకై ప్రతి ఒక్కరు పాటుపడాలి

## ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనార్టీ జెఏసి రాష్ట్ర చైర్మన్ రాజేశ్వర్

జన్నారం, అక్టోబర్ 26 (విజన్ ఆంధ్ర) : కొమురం భీం ఆశయ సాధనకై ప్రతి ఒక్కరు పాటుపడాలని ఎస్సి, ఎస్టీ, బీసీ మైనార్టీ జెఏసి రాష్ట్ర చైర్మన్ తల్లాపెల్లి రాజేశ్వర్ అన్నారు. జల్ జంగల్ జమీన్ నినాదంతో ఆదివాసీల హక్కులకై విరోచితంగా పోరాడి అసువులు బాసిన గోండు వీరుడు ఆదివా సీల ఆరాధ్య దైవం కొమరం భీం వర్ధంతిని పురస్క రించుకుని సోమవారం రోజున జన్నారం మండలం లోని ఇంధనపల్లి చౌరస్తాలో గల కొమరం భీం విగ్ర హానికి ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివా ళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ ఆనాడు ఆదివాసులు భూమి కోసం బానిసత్వ విముక్తి కోసం ఎదుర్కొంటున్న సమస్య లపై ఆదివాసి వీరుడు కొమురం భీం చేసిన పోరా టం మరు వలేనిదన్నారు. కొమరం భీమ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు ప్రతి ఒక్కరూ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జన్నారం మండల సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షులు జాడి గంగాధర్ ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ జేఏసీ జిల్లా నాయకులు మూల భాస్కర్ గౌడ్ , ఎంఎస్ఎఫ్ మండల ఇన్చార్జి కొండ కూరి ప్రభుదాస్, సంఘం మండల అధ్య క్షులు రత్నం లక్ష్మణ్, రాష్ట్ర నాయకులు మోతే పు రుషోత్తం ఆదివాసి గిరిజన నాయకులు పాల్గొ న్నారు.